published from Kadapa

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



శ్రీవారి మెట్టుమార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

కడప Kadapa | సంపుటి:01 Vol.No.01 | సంచిక:161 Issue No. 161 | బుధవారం మే 07, 2025 Wednesday 07 May 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor: Ankireddypalle Ramamohan Reddy | పేజీలు :8 Pages 8 | వెల:రూ 3/- Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

## ఓబుళాపురం మైనింగ్ కేసు..

# గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష

-ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు

- ఛార్జిషీట్‌లో గాలి జనార్దన్‌రెడ్డి, మెఫజ్ అలీఖాన్, సబితా ఇంద్రారెడ్డి, వీడీ రాజగోపాల్, కృపానందం, బీవీ శ్రీనివాసరెడ్డి పేర్లు




ప్రజాభూమిప్రతినిధి,నాంపల్లి

అనంతపురం జిల్లా ఓబుళాపురం మైనింగ్ కేసులో (OMC) హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు వెలువరించింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా ఐదుగురిని దోషులుగా తేల్చింది. ఏ2 గాలి జనార్దన్‌రెడ్డిని దోషిగా తేల్చిన సీబీఐ కోర్టు ఏడేళ్ల జైలుశిక్ష విధించింది.

మిగతా 2లో

## దేవాదాయ శాఖలో 137 ఉద్యోగాల భర్తీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం




-డిప్యూటీ కమిషనర్ సహా గ్రేడ్ 1, 3 ఈవో పోస్టుల ఖాళీలు

-మరో 200 వైదిక సిబ్బంది కొలువుల నియామకాలకు అంగీకారం

-కొత్తగా 16 ఆలయాల్లో నిత్యాన్నదాన పథకం అమలు

-23 ప్రధాన ఆలయాలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి

-ఆగమశాస్త్రం ప్రకారమే ఆలయాల అభివృద్ధి పనులు

-భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా కార్యక్రమాలు చేపట్టాలి

-దేవాలయ భూముల్లో శాఖాహార హోటళ్లకు మాత్రమే అనుమతి

-దేవాదాయ శాఖపై సమీక్షలో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

దేవాదాయ శాఖలో ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్న డిప్యూటీ కమిషనర్, గ్రేడ్ 1, 3 ఈవోతో సహా భారీగా పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. మొత్తం 5 విభాగాల్లో 137 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ 6, అసిస్టెంట్ కమిషనర్ 5, గ్రేడ్-1 ఈవో 6, గ్రేడ్-3 ఈవో 104, 16 జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. ఈ నియామక ప్రక్రియ త్వరగా పూర్తిచేసి ఆలయాలు సమర్ధవంతంగా నిర్వహించేలా చూడాలన్నారు. అలాగే 200 వరకు ఉన్న వైదిక సిబ్బంది ఖాళీలను కూడా అర్హులైన వారితో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. మంగళవారం సచివాలయంలో దేవాదాయ శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు.

ప్రతి భక్తుడికు అన్నప్రసాదం :

రాష్ట్రంలోని 23 ప్రధాన ఆలయాలు ఉండగా... వీటిలో శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాణిపాకం, బెజవాడ దుర్గమ్మ, అన్నవరం, ద్వారకా తిరుమల, సింహాచలం ఇలా 7 ఆలయాల్లో మాత్రమే నిత్యాన్నదానం జరుగుతోంది. అయితే ముఖ్యమంత్రి... మిగిలిన 16 ఆలయాల్లో కూడా భక్తులకు అన్నదాన పథకం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో

## అర్జీ అంటే కాగితం కాదు.. ప్రజల ఆవేదన

- పరిష్కరించాలన్న తపన, సహనం అవసరం

- సమస్యను సంతృప్తి చెందేలా పరిష్కరించినప్పుడే సార్థకత

- అర్జీదారులను కుటుంబ సభ్యులుగా భావించి సమస్యకు పరిష్కారం చూపండి

- సీఎంవో పీజీఆర్ఎస్ సెల్ చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ డా. సీహెచ్ చిన్నారావు

- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆధ్వర్యంలో పీజీఆర్ఎస్ సామర్థ్య నిర్మాణ శిక్షణ వర్క్‌షాప్

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:




ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజలు సమర్పించే అర్జీని కాగితంలా భావించొద్దని.. వారి వేదనగా భావించి పరిష్కరించాలన్న తపన, సహనం ఉన్నప్పుడే అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యకు పరిష్కారం లభించి, ప్రభుత్వ లక్ష్యం నెరవేరు తుందని.. జిల్లా అధికారులు అర్జీదారులను వారి కుటుంబ సభ్యులుగా భావించి ప్రతి అర్జీకి సరైన పరిష్కారం చూపాలని సీఎంవో పీజీఆర్ఎస్ సెల్ చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ డా. సీహెచ్ చిన్నారావు అన్నారు.కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) జిల్లాస్థాయి అధికారులకు సామర్థ్య నిర్మాణ శిక్షణ వర్క్‌షాప్ జరిగింది. పీజీఆర్ఎస్ ద్వారా గ్రీవెన్స్ రిడ్రెసల్ అధికారి అర్జీని స్వీకరించింది మొదలు నిర్దేశ గడువులో దరఖాస్తుదారుడు పూర్తిస్థాయి సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించే వరకు వివిధ దశల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవహరించాల్సిన తీరుపై చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ చిన్నారావు సూచనలు చేసి, అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. సమస్య పరిష్కార సామర్థ్యం అనేది పాలనపై ప్రజల్లో విశ్వాసం పెంచుతుందని, ప్రతి అర్జీని సహానుభూతితో,

మిగతా 2లో

## కొత్త రేషన్ కార్డులకు అప్లై చేసుకోండి




-నూతన రైస్ కార్డులకు, మార్పులు చేర్పుల నమోదు నేటి నుండి అవకాశం

-దగ్గర్లోని గ్రామ వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం

-వారం రోజుల తదుపరి వాట్సాప్ గవర్నెన్సు ద్వారా సేవలు అందుబాటులోకి

-జూన్ మాసంలో స్మార్టు కార్డుల రూపంలో రైస్ కార్డుల జారీకి సన్నాహాలు

-రాష్ట్ర ఆహార & పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-


నూతన రైస్ కార్డుల జారీతో పాటు మార్పులు చేర్పులకు సంబందించి మొత్తం ఆరు రకాల సేవల నమోదుకు నేటి (బుధవారం )నుండి అవకాశం కల్పిస్తున్నట్లు రాష్ట్ర ఆహార & పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నూతన రైస్ కార్డుల జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్న వారిని తొలగించండం మరియు కార్డులను సరెండర్ చేయడం తదితర ఆరు రకాల సేవలు అందుబాటులోకి తేవడం జరుగుచున్నదన్నారు. ఇందుకై దగ్గర్లోని గ్రామ, వార్డు సచివాల యాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించ బడిందని, వారం రోజుల తుదుపరి వాట్సాప్ గవర్నెన్సు ద్వారా కూడా ఈ సేవలను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించ బడుతుందని తెలిపారు. జూన్ మాసంలో స్మార్టు కార్డుల రూపంలో నూతన రైస్ కార్డుల జారీకి సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

మిగతా 2లో

## కుట్టుమిషన్ శిక్షణ ముసుగులో భారీ అవినీతి

వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:




రాష్ట్రంలో మహిళలకు వృత్తినైపూణ్యాలను అందించే కార్యక్రమాలను కూడా అవినీతి కల్పతరువులుగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ బీసీ, ఓబీసీ, కాపుమహిళలకు కుట్టుశిక్షణ, మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఏకంగా తొలి విడతలో రూ.157 కోట్లు దోచుకునేందుకు తెగబడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ శిక్షణ సంస్థలను కాదని, కూటమి నేతలు తమకు అనుకూలమైన వ్యక్తులకు నిబంధనలకు విరుద్ధంగా టెండర్లను కట్టబెట్టారని ఆరోపించారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా మహిళలను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం ఇప్పుడు వారి కోసం కేటాయించిన సొమ్మును సైతం కాజేస్తోందని ధ్వజమెత్తారు. ఇంకా ఆమె ఏమన్నారంటే...కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దోచుకో.. తినుకో..పంచుకో అనే లక్ష్యంతో పనిచేస్తోంది. రాష్ట్రంలో రెండు న్నర కోట్ల మంది మహిళలు ఉన్నారు. వారికి ఎన్నికల హామీల్లో ఇచ్చిన వాటిని ఏ ఒక్కటీ నేటికీ అమలు చేయడం లేదు. ఈ రోజు తల్లికివందనం, మహాశక్తి, ఉచిత బస్సు, కళ్యాణమస్తు, పండుగ కానుకలు వంటి స్కీంలు ఎక్కడా అమలు చేయడం లేదు. ఇప్పుడు మహిళలకు కుట్టుమిషన్లు, శిక్షణ కోసం నిర్దేశించిన స్కీంలోనూ అవినీ తికి పాల్పడ్డారు. మొదటి విడతలో రూ.157 కోట్లు దోచుకునేందుకు ప్లాన్ చేశారు.

మిగతా 2లో

## స్టీల్ ప్లాంట్ ను దెబ్బతీస్తోన్న కేంద్రం




-తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోకపోతే 21 నుంచి నిరవధిక నిరహార దీక్ష

-పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం:

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అన్ని విధాలా దెబ్బతీస్తోందని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1545వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని ఆమె సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం కాకుండా ప్రయివేటీకరణ దిశగా వెళ్లేందుకు కేంద్రం రూ.11 వేల కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటించిందన్నారు. ఒక చేత్తో నిధులిచ్చి మరో చేత్తో దోచుకుంటోందని విమర్శించారు. 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్టీల్‌ప్లాంట్ సంపూర్ణ లాభాల బాటలో నడిచిందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కర్మాగారానికి కష్టాలు మొదలయ్యాయని తెలిపారు. ప్లాంట్ నష్టాల దిశగా వెళ్లడానికి కారణమేంటని ప్రశ్నించారు. మోడీ గడిచిన పదేళ్లలో రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. టిడిపి కూటమి ప్రజాప్రతి నిధులు మాత్రం ఆయనను భుజాలపై మోస్తున్నారని విమర్శించారు. ప్లాంట్‌కు సమీపంలోని గంగవరం పోర్టులో ఉన్న సుమారు రూ.9500 కోట్ల విలువైన

ప్రజాభూమి

## స్టీల్ ప్లాంట్‌ను దెబ్బతీస్తోన్న కేంద్రం

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వానికి చెందిన 10 శాతం వాటాలను కేవలం రూ.650 కోట్లకు అదానీకి గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమ్మేశారన్నారు. అదానీ అంటేనే బిజెపి అని తెలిపారు. ఉక్కు కార్మికుల పక్షాల కాంగ్రెస్ నిలబడుతోం దన్నారు. విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు నినాదంతో ఏర్పాటైన ప్లాంట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయివేటీకరించేందుకు పూనుకోవడం దారుణమ న్నారు. వేలాది మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించడం.. నిర్వాసితుల హక్కులను కాలరాయడమే అవుతుందన్నారు. ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని, సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకూ ప్లాంట్ నుంచి తొలగించిన కార్మికులకు ఈ నెల 20వ తేదీలోపు విధుల్లోకి తీసుకోకపోతే 21 నుంచి తాను నిరవధిక నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు. దీక్షా శిబిరంలో కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల ముత్యాలు, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె.అయోధ్యరామ్, డి.ఆది నారాయణ పాల్గొన్నారు.

## గాలి జనార్ధన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష

మొదటిపేజీ తరువాయి

దోషులు అందరికీ ఏడేళ్ల జైలుశిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తున్నట్లు పేర్కొంది.

ఏ3 వీడీ రాజగోపాల్‌ను, ఏ4 ఓఎంసీ కంపెనీని, ఏ7 మెఫజ్ అలీఖాన్‌ను సీబీఐ కోర్టు దోషిగా తేల్చింది. వీడీ రాజగోపాల్‌కు అవినీతి నిరోధక చట్టం కింద నాలుగేళ్ల జైలుశిక్ష ఖరారు చేసింది. ఏ4 ఓఎంసీ కంపెనీని దోషిగా తేల్చిన సీబీఐ కోర్టు, రూ.లక్ష, రూ.లక్ష చొప్పున రూ.2 లక్షల జరిమానా విధించింది.

నిర్దోషులు: సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా తేల్చింది. 2004-09 మధ్య గనులశాఖ మంత్రిగా సబిత పనిచేశారు. సబితతో పాటు విశ్రాంత ఐఏఎస్ కృపానందంను నిర్దోషిగా తేలుస్తూ సీబీఐ కోర్టు తీర్పు ఇచ్చింది. ఓఎంసీ కేసు విచారణ దశలోనే ఏ5 లింగారెడ్డి మృతి చెందారు. 2022లో ఏ6 శ్రీలక్ష్మిని తెలంగాణ హైకోర్టు కేసు నుంచి డిశ్చార్జి చేసింది.

15 ఏళ్ల తర్వాత తుది తీర్పు: ఓబుళాపురం మైనింగ్ కేసులో 15 ఏళ్ల తర్వాత తుది తీర్పు వచ్చింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీలో ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్రం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఓఎంసీ ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో సీబీఐ కేసు నమోదు చేసింది.ఓఎంసీ కేసులో 2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఛార్జిషీట్‌లో గాలి జనార్ధన్‌రెడ్డి, గాలి జనార్ధన్‌రెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్, అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, వీడీ రాజగోపాల్, కృపానందం, బీవీ శ్రీనివాసరెడ్డి పేర్లు చేర్చింది. మొత్తం 4 అభియోగపత్రాల్లో 9 మందిని నిందితులుగా చేర్చింది.ఓబుళాపురం మైనింగ్ కేసు విచారణను సుప్రీంకోర్టు పర్యవేక్షిస్తూ మే నెలలోగా పూర్తి చేయాలంటూ గడువు విధించడంతో గత నెలలో వాదనలు ముగిసాయి. విచారణ దశలోనే ఏ5 లింగారెడ్డి మృతి చెందారు. 2022లో తెలంగాణ హైకోర్టు ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని కేసు నుంచి డిశ్చార్జి చేసింది. తాజాగా సీబీఐ కోర్టు సబితా ఇంద్రారెడ్డిని, విశ్రాంత ఐఏఎస్ కృపానందంను నిర్దోషిగా తేల్చింది. మిగిలిన నిందితులకు సంబంధించి సీబీఐ కోర్టు నేడు తీర్పు వెలువరించి, శిక్షలను ఖరారు చేసింది.

## కుట్టుమిషన్ శిక్షణ ముసుగులో భారీ అవినీతి

మొదటిపేజీ తరువాయి

మొత్తంగా రూ. 254 కోట్లను యాభై రోజుల్లో దోచుకునేందుకు సిద్ధమయ్యారు. కుట్టుమిషన్ ట్రైనింగ్ అంటూ కుంభకోణంకు పాల్పడ్డారు. మహిళలకు ఇచ్చే కుట్టుమిషన్లు, దాని శిక్షణ కార్యక్రమాన్ని అడ్డం పెట్టుకుని పెద్ద ఎత్తున దోచుకునేందుకు సిద్దపడ్డారు. ఒక మహిళ మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న శాఖలో ఈ అవినీతి జరగడం దారుణం. మొదట్లో లక్ష మంది మహిళలకు శిక్షణ ఇస్తామని చెప్పారు. యాభై రోజుల్లో ఏకంగా రూ.157 కోట్ల స్కామ్‌కు తెర లేపారు. రెండు రోజులుగా రాష్ట్రం లోని మహిళలు గగ్గోలు పెడుతున్నారు.అయినా రాష్ట్రప్రభుత్వంలోని పెద్దలు నోరు మెదపడం లేదు. కుట్టుమిషన్, శిక్షణ కార్యక్రమాన్ని మహిళా దినోత్సవం నాడు సీఎం చంద్రబాబు ప్రారంభించారు. బీసీ, ఈబీసీ, కాపు మహిళలు లక్ష మందికి కుట్టుశిక్షణ ఇవ్వాలని ప్రారంభించిన ఈ పథకాన్ని అవినీతికి అడ్డాగా మార్చేశారు. కుట్టుమిషన్, శిక్షణకు కలిపి సుమారుగా ఒక్కో మహిళకు వెచ్చించే వ్యయం సుమారు రూ. 7,300 అవుతుంది. కానీ కూటమి ప్రభుత్వం ఒక్కొక్కరికీ రూ.23వేల రూపాయలు అవుతుందని అంచనా వేసింది. దీనిలో ఒక్కొక్కరి పేరుమీద దాదాపు రూ.15,700 అవినీతికి పాల్పడుతున్నారు. ఇంత ఎక్కువ మొత్తాలకు ఎలా కేటయింపులు చేశారు. మొదటి విడతలో రూ.157 కోట్లు దోచుకునే ప్రయత్నం చేశారు. టెండర్ నిబంధనల ప్రకారం శిక్షణ ప్రారంభమైన పదిహేను రోజులకు 33 శాతం, ముప్పై రోజుల తరువాత మరో 33 శాతం, యాభై రోజుల తరువాత మిగిలిన 34 శాతం విడుదల చేయాలి. కానీ ఈ కాంట్రాక్టర్‌కు మొబిలైజేషన్ అడ్వాన్స్‌ల కిందనే ఏకంగా రూ.25 కోట్లు విడుదల చేసేందుకు సిద్దమయ్యారు. కాంట్రాక్టర్‌కు లబ్ధి చేకూర్చేందుకు ఎలా ప్రయత్ని స్తున్నారో అర్థమవుతోంది. ఒక్కో లబ్ధదారుకు నలభై అయిదు రోజులకు గానూ 360 గంటలు శిక్షణ ఇవ్వాల్సి ఉంది. అయితే వీరు మాత్రం 135 గంటలు మాత్రమే శిక్షణ ఇచ్చారు. కనీసం ట్రైనింగ్ కిట్ కూడా ఇవ్వలేదు ఆమె ధ్వజమెత్తారు.

## దేవాదాయ శాఖలో 137 ఉద్యోగాల భర్తీకి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం



మొదటిపేజీ తరువాయి

'అన్నప్రసాదం' రుచి, నాణ్యత, పరిశుభ్రత ఉండేలా భక్తులకు పవిత్ర భావన కలిగేలా అందించాలి. ఇందుకోసం వాలంటరీగా వచ్చేవారి సేవలను వినియోగించుకోవాలి. అన్నప్రసాద కార్యక్రమానికి ఆదాయం సరిపోని దేవాలయా లకు 7 ప్రధాన ఆలయాల నుంచి నిధులు సమకూర్చేలా చూడాలి. తిరుమల వెంగమాంబ అన్నప్రసాదం తరహాలో ప్రమాణాలు పాటించాలి. దేశంలో ఎక్కడా లేనట్టుగా రాష్ట్రంలో అన్నప్రసాద వితరణ జరగాలి. అలాగే ప్రసాదాల నాణ్యతపైనా దృష్టి పెట్టాలి. ఆయా ఆలయాల ప్రసాదాల విశిష్టత కొనసాగేలా చూడాలి. నాణ్యతా పరీక్షలను ఎప్పటిక ప్పుడు నిర్వహించాలి.' అని సీఎం అన్నారు.

దశలవారీగా ప్రముఖ ఆలయాల అభివృద్ధి:

రాష్ట్రంలోని అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్న ముఖ్యమంత్రి, మొదటి దశలో 23 ఆలయాలకు సంబంధించి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు సూచించారు.

మాస్టర్ ప్లాన్ ఆగమ శాస్త్రానికి అనుగుణంగా ఉండాలని, టెంపుల్ టూరిజానికి ఇవి గ్రోత్ ఇంజిన్లు అయ్యేలా చూడాలని చెప్పారు. 'దేవాలయ భూములు ఆక్రమణకు గురవ్వకుండా, ఆస్తులను పరిరక్షించేలా.. వాణిజ్య సంస్థలకు లీజుకు ఇచ్చేందుకు కమిటీ వేసి సమగ్ర విధానాన్ని తీసుకురావాలి. దీంతో వచ్చే ఆదాయాన్ని తిరిగి ఆలయాల అభివృద్ధికి వినియోగించాలి. ఈ క్రమంలో ఎక్కడా భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలి. దేవాదాయ భూములు హోటళ్లకు లీజుకు ఇచ్చినప్పుడు అక్కడ శాఖాహారం మాత్రమే అందించేలా అనుమతి ఇవ్వాలి.' అని ముఖ్యమంత్రి చెప్పారు.

అన్ని నోటిఫైడ్ ఆలయాల్లో సీసీ కెమెరాలు :

'బాలాజీ ఆలయ నిర్మాణ నిధి' ఏర్పాటు చేసి... రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున కొత్త ఆలయం నిర్మాణం చేపట్టాలి. ఆలయాలు నిర్మించి, నిర్వహణ విస్మరించొద్దు... ఆలయ కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా నిత్యం దూపదీప నైవేద్యాలు అందేలా చూడాలి. దేవాలయాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం 50 వేలకు పైగా ఆదాయం ఉన్న ఆలయాల్లో మాత్రమే సీసీ కెమేరాలు ఉండగా... 6సీ కేటగిరీ కింద నోటిఫైడ్ అయిన 24,538 ఆలయాల్లోనూ సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

శ్రీశైల క్షేత్రం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి :రాష్ట్రంలో ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం రెండూ కొలువైన ఒకే ఒక్క క్షేత్రం శ్రీశైలమని... తిరుమల తిరుపతి స్థాయిలో శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీశైలంలో దేవాదాయ శాఖ భూములు పరిమితంగా ఉన్నందున ప్రణాళికాబద్ధంగా వినియోగించు కోవాలని సూచించారు. ఇకపై ప్రైవేట్ సంస్థలు, వ్యక్తులకు భూకేటాయింపుల విషయంలో ఆచితూచి వ్యవహరించాలని స్పష్టం చేశారు. శ్రీశైలంలో వసతి గృహాలు ప్రభుత్వమే నిర్మించేలా చూడాలని చెప్పారు.

పచ్చదనం పెంచేందుకు అధిక ప్రాధాన్యత : అన్ని ఆలయాల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకున్నాం. 6 ఏ కేటగిరి ఆలయాల్లో ఇప్పటికే 19 వేల మొక్కలు నాటాము. అటవీ శాఖతో సమన్వయం చేసుకుని మిగిలిన ఆలయాల్లో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలు చేపడతాం. ఆలయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా సెంట్రలైజ్డ్ శానిటేషన్ టెండర్లు పిలిచాం. 175 ఆలయాల్లో ఆన్‌లైన్ దర్శనం, సేవ, వసతి, ఈ హుండీ వంటివి తీసుకువచ్చాం. రూ.7 కోట్ల ఆదాయం కన్నా ఎక్కువ వచ్చే 22 ఆలయాల్లో వాట్సప్ గవర్నెన్స్ సేవలు ప్రవేశపెట్టాం. కృష్ణా, గోదావరి హారతులు ప్రతినిత్యం కొనసాగిస్తాం.' అని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

ఏడాదికి రూ.1,300 కోట్లకు పైగా ఆదాయం :

రాష్ట్రంలో మొత్తం నోటిఫైడ్ ఆలయాలకు ఏడాదికి రూ.1,300 కోట్లకుపైగా ఆదాయం వస్తోంది. అందులో రూ. 850 కోట్లు టాప్ 7 ఆలయాల నుంచి సమకూరుతోంది. రూ.5 లక్షలు కన్నా ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయాల నుంచి 9 శాతం మొత్తాన్ని కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద జమచేస్తున్నారు. 2024-25లో సీజీఎఫ్‌కు రూ.149 కోట్లు రాగా... రాష్ట్రంలో వివిధ ఆలయాల్లో రూ.111 కోట్లతో 48 పనులు జరుగుతున్నాయి. మొత్తం నోటిఫైడ్ ఆలయాలు 25,028 కాగా, వీటిలో ప్రస్తుతం రూ.50 లక్షల పైన ఆదా యం వచ్చే 6ఏ కేటగిరి ఆలయాలు-169, రూ.15 లక్షల నుం చి రూ.50 లక్షలు వరకు ఆదాయం ఆర్జిస్తున్న 6బీ కేటగి రీ ఆలయాలు-321, రూ.15 లక్షలు కన్నా తక్కువ ఆదాయం వచ్చే 6సీ కేటగిరీ ఆలయాలు-24,538 ఉన్నాయి.

ప్రతి నియోజకవర్గంలో ఒక కొత్త ఆలయం: బాలాజీ ఆలయ నిర్మాణ నిధి ఏర్పాటు చేసి రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున కొత్త ఆలయం నిర్మాణం చేపట్టాలన్నారు. ఆలయాలు నిర్మించి, నిర్వహణ విస్మరించొద్దని సీఎం స్పష్టం చేశారు. ఆలయ కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా నిత్యం దూపదీప నైవేద్యాలు అందేలా చూడాలన్నారు. దేవాలయాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.ప్రస్తుతం 50 వేలకు పైగా ఆదాయం ఉన్న ఆలయాల్లో మాత్రమే సీసీ కెమెరాలు ఉన్నాయని, 6సీ కేటగిరీ కింద నోటిఫై అయిన 24,538 ఆలయాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తిపీఠం రెండూ కొలువైన క్షేత్రం శ్రీశైలమని, తిరుమల తిరుపతి స్థాయిలో శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీశైలంలో దేవాదాయ శాఖ భూములు పరిమితంగా ఉన్నందున ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు.ఇకపై ప్రైవేట్ సంస్థలు, వ్యక్తులకు భూకేటా యింపుల విషయంలో ఆచితూచి వ్యవహరించాలని స్పష్టం చేశారు. శ్రీశైలంలో వసతి గృహాలు ప్రభుత్వమే నిర్మించేలా చూడాలని చెప్పారు. దేవాలయాల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకున్నామని దేవాదాయశాఖ అధికారులు వివరించారు. 6 ఏ కేటగిరి ఆలయాల్లో ఇప్పటికే 19 వేల మొక్కలు నాటామని వివరించారు. అటవీశాఖతో సమన్వయం చేసుకుని మిగిలిన ఆలయాల్లో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఆలయాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా సెంట్రలైజ్డ్ శానిటేషన్ టెండర్లు పిలిచామని అన్నారు. 175 ఆలయాల్లో ఆన్‌లైన్ దర్శనం, సేవ, వసతి, ఈ హుండీ వంటివి తీసుకువ చ్చామని వివరించారు. రూ.7 కోట్ల ఆదాయం కన్నా ఎక్కువ వచ్చే 22 ఆలయాల్లో వాట్సప్ గవర్నెన్స్ సేవలు ప్రవేశపెట్టా మన్నారు. కృష్ణా, గోదావరి హారతులు ప్రతినిత్యం కొనసాగి స్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.రాష్ట్రంలో మొత్తం నోటిఫైడ్ ఆలయాలకు ఏడాదికి రూ.1,300 కోట్లకుపైగా ఆదాయం వస్తోందని స్పష్టం చేశారు. అందులో రూ.850 కోట్లు టాప్ 7 ఆలయాల నుంచి సమకూరుతోంద న్నారు. 5 లక్షలు కన్నా ఎక్కువ ఆదాయం వచ్చే ఆలయాల నుంచి 9 శాతం మొత్తాన్ని కామన్ గుడ్ ఫండ్ (CGF) కింద జమచేస్తున్నారని వివరించారు. 2024-25లో సీజీఎఫ్‌కు రూ.149 కోట్లు వచ్చాయని రాష్ట్రంలో వివిధ ఆలయాల్లో రూ.111 కోట్లతో 48 పనులు జరుగుతున్నాయని తెలిపారు. మొత్తం నోటిఫైడ్ ఆలయాలు 25,028 కాగా, వీటిలో ప్రస్తుతం రూ.50 లక్షల పైన ఆదాయం వచ్చే 6ఏ కేటగిరి ఆలయాలు-169, రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షలు వరకు ఆదాయం ఆర్జిస్తున్న 6బీ కేటగిరీ ఆలయాలు-321, రూ.15 లక్షలు కన్నా తక్కువ ఆదాయం వచ్చే 6సీ కేటగిరీ ఆలయాలు-24,538 ఉన్నాయని సీఎంకు వివరించారు.

## దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి: ఉండవల్లి శ్రీదేవి



ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:- రాజధాని అమరావతి దేశంలోనే అత్యుత్తమంగా రూపుదిద్దుకోనుం దని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి ధీమా వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెలుగుదే శం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లా డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృ త్వంలో అమరావతి పునఃనిర్మాణ కార్యక్ర మాలు అత్యంత వైభవంగా ప్రారంభమ య్యాయని, ప్రపంచానికి ధీటైన రాజధాని నిర్మాణా నికి ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ రూ.49 వేల కోట్ల విలువైన 74 పనులకు శంకుస్థాపన చేయడం, కేంద్ర ప్రభుత్వం అమరావతి పునఃనిర్మాణానికి సంపూర్ణ మద్దతు ప్రకటించడం రాష్ట్ర అభివృద్ధికి శుభపరిణామమని శ్రీదేవి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కలిసికట్టుగా ఈ పనులు పూర్తి చేయాలని ప్రధాని సూచించారని గుర్తుచేశారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కృషి కూడా అమరావతి నిర్మాణంలో కీలకమని ప్రశంసించారు.

గత వైసీపీ ప్రభుత్వంపై శ్రీదేవి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "జగన్మోహన్ రెడ్డి తన పాలనలో అమరావతిని ధ్వంసం చేసి, రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. 'మాట తప్పను, మడమ తిప్పను' అని చెప్పి అమరావతి విషయంలో మాట మార్చారు" అని ఆరోపించారు. మద్యం కుంభకోణా లతో రాష్ట్రాన్ని దోచుకున్నారని, రుషికొండపై అనవసర వ్యయం చేశారని ధ్వజమెత్తారు. దళిత రాజధానిగా రూపుదిద్దుకోవాల్సిన అమరావతిని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు."అమరావతి 2.0 కింద 17 కీలక ప్రాజెక్టులకు నిధులు మంజూర య్యాయి. అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తిచేయ డంతో పాటు, నూతన ఐకానిక్ భవనాలను నిర్మిస్తాం" అని శ్రీదేవి వివరించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలు, హ్యాపీనెస్ట్ వంటి ప్రాజెక్టులు రూపుదిద్దుకోనున్నాయని తెలిపారు. అమరావతిలో అందుబాటులో ఉన్న రెండు లక్షల కోట్ల విలువైన మిగులు భూమి ద్వారా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేయవచ్చని ఆమె పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి పునర్నిర్మాణం వేగంగా జరుగుతుం దని, రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో పయనిస్తుం దని శ్రీదేవి విశ్వాసం వ్యక్తం చేశారు."చంద్రబాబు రాత్రింబవళ్లు రాజధాని కోసం శ్రమిస్తున్నారు. బహుశ ఆయన పడుకునేది రోజుకి 4 గంటలు మాత్రమే. ఈ వయసులో కూడా ఆయన ఎంతో కష్టపడుతున్నారు. అందరూ అలా కష్టపడలేరు. ఆయన ఒక విజనరీ లీడర్. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు అమరావతి రాజధాని నిర్మాణానికి అందరూ కలసి మెలసి భుజం భుజం కలిపి ముందుకెళ్లాలి. సౌత్ ఇండియాలో బెస్ట్ క్యాపిటల్ గా మారాలి. అమరావతి మహిళా రైతుల కృషి కూడా మరువలేనిది. వైసీపీ హయాంలో ప్రజలకు చెందాల్సిన వాటి గురించి ప్రజా ప్రతినిధిగా వెళ్లి అడిగితే విలువ లేకుండా పోయేది. కాని నేడు ఆ పరిస్థితులు లేవు. అడిగకముందే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయి" అని ఉండవల్లి శ్రీదేవి తెలిపారు.

## కొత్త రేషన్ కార్డులకు అప్లై చేసుకోండి

మొదటిపేజీ తరువాయి

మంగళవారం రాష్ట్ర సచివాలయం నాల్గోబ్లాక్ ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ 2024 ఎన్నికల నేపథ్యంలో నూతన కార్డుల జారీని నిలిపివేయాల్సినదిగా భారత ఎన్నికల సంఘం గత ఏడాది మార్చిలో ఆదేశాలు జారీచేయడం జరిగింద న్నారు. తదుపరి ఇకెవైసి తప్పని సరిగా నమోదు చేయాలని సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు నూతన కార్డుల జారీకి అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇకెవైసి ప్రక్రియ వల్ల నూతన రైస్ కార్డుల జారీ ఆలస్యం అయిందని, అయితే ఇప్పటి వరకు 94.4 శాతం మేర ఇకెవైసి ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో నూతన రైస్ కార్డుల జారీకి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 1,46,21,223 రైస్ కార్డులు ఉన్నాయని, ఈ కార్డుల ద్వారా దాదాపు 4,24,59,028 మంది తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఐదు సంవత్స రాల్లోపు పిల్లలకు మరియు 80 సంవత్సరాలు పైబడిన వారికి ఇకెవైసి చేయాల్సిన అవసరం లేదనే వెసులుబాటు కల్పించడం తో దాదాపు 6,45,765 మందికి ఇకెవైసి చేయడం జరగలేదన్నారు. అదే విధంగా ఇప్పటికే 3,94,08,070 మంది తమ రైస్ కార్డులో మార్పులు చేర్పుల కోసం నమోదు చేసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు.

ఈ ఏడాది జూన్ మాసంలో క్యూఆర్ కోడ్ తో స్మార్టు రైస్ కార్డులను జారీ చేస్తామని, ఆ కార్డులపై కుటుంబ సభ్యుల వివరాలు అన్నీ ఉంటాయని, ఆ కార్డును స్కాన్ చేయగానే అన్ని వివరాలు కనిపి స్తాయని, డాటా బేస్ కి ఈ కార్డును లింక్ చేయడం వల్ల సిస్టమ్ లో ఆటో మేటిక్ గా డాటా కూడా అప్డేట్ అవ్వడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గత ఆదివారం కురిసిన అకాల వర్షం వల్ల ఉభయ గోదావరి జిల్లాల్లో దాదాపు 7 సెంటీ మీటర్ల వరకూ వర్షపాతం నమోదు అయిందని, పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు.

దీపం-2 పథకం క్రింద నేటికి 1,50,19,303 గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందని, సిలిండర్ డెలివరీ చేసిన కొన్ని గంటల్లోనే రాయితీ సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందన్నారు. జూన్ 12 నుండి రాష్ట్రంలోని 41 వేల ప్రభుత్వ పాఠశాలలకు మరియు 4 వేల సంక్షేమ వసతి గృహాలకు ఫైన్ క్వాలిటీ రైస్ను 25 కే.జీ.ల బ్యాగ్ల ద్వారా ప్రతి మాసం పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## అర్జీ అంటే కాగితం కాదు.. ప్రజల ఆవేదన



మొదటిపేజీ తరువాయి

నిజాయితీగా పారదర్శకత, జవాబుదారీతనంతో పరిష్కరించాలన్నారు. అర్జీ అంటే ఒక కాగితం కాదు.. దాని వెనుక కొందరి జీవితాలు, ఉద్వేగాలు, ఆవేదనలు ఉంటాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి శాఖకు మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీగా ఒకరికి బాధ్యతలు అప్పగించడం జరిగిందని.. అర్జీని కిందిస్థాయి అధికారికి అప్పగించకుండా గ్రీవెన్స్ రిడ్రెసల్ అధికారే అర్జీదారునితో ఫోన్లో లేదా నేరుగా కలిసి మాట్లాడి, సమస్యను సావధానంగా వినాలన్నారు. సున్నిత అంశాల్లో అయితే నేరుగా కలిసి మాట్లాడటం మంచిదని పేర్కొన్నారు. మండలస్థాయిలో ఎంపీడీవో, తహసీల్దార్, ఎస్‌హెచ్‌వో తదితర అధికారులు అర్జీల పరిష్కారంలో ప్రత్యక్ష భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. అప్పుడే అర్జీల పరిష్కా రంలో నాణ్యతతో పాటు సంతృప్తి స్థాయి పెరుగుతుందని వివరించారు. కిందిస్థాయిలో పరిష్కా రానికి వీల్లేని వాటిని సరైనవిధంగా పైస్థాయికి పంపాల్సి ఉంటుందని, అదేవిధంగా అర్జీదారునికి తెలుగులో స్పష్టమైన వివరణతో ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని సూచించారు. సమర్థవంతమైన సమస్య పరిష్కారం అనేది కేవలం ప్రజలకు, ప్రభుత్వానికే కాకుండా అధికారి వ్యక్తిగత, వృత్తిగత వృద్ధికి ఉపయోగపడుతుందని, సమష్టి భాగస్వామ్యంతో ప్రభుత్వ లక్ష్యాలు, దార్శనికతకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ సారథ్యంలో పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా ముందుకుతీసుకెళ్లాలని చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ చిన్నారావు సూచించారు. గ్రీవెన్స్ రిడ్రెసల్ ఆడిటింగ్, ఫీడ్‌బ్యాక్ మెకానిజం తదితరాలపైనా వర్క్‌షాప్‌లో వివరించారు.సమావేశంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండల, డివిజన్ స్థాయి అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు

## పర్యాటక శాఖ సివిల్ పనుల కోసం విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై తక్షణ విచారణను చేపట్టాలి

### కేంద్ర ప్రధాన విజిలెన్స్ కమిషనర్ కు,రాష్ట్ర విజిలెన్స్ కమిషనర్ కు,రాష్ట్ర ముఖ్యమంత్రికి,టూరిజం మంత్రి కి జనసేన నేత పీతల మూర్తి యాదవ్ ఫిర్యాదు

ప్రజాభూమి విశాఖపట్నం




పర్యాటక శాఖ ప్రసాద్ పథకం నిధుల దుర్వినియోగం ఫలితంగా విశాఖ లొ సింహాచలం దేవస్థానంలో యాత్రికుల విషాద మరణానికి దారితీసింది,దీని ఫలితంగా అంతర్లీన ప్రాజెక్టు అవకతవకలు మరియు జీవీఎంసీ మరియు దాని అనుబంధ జి20 మరియు స్మార్ట్ సిటీస్ అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన నిధుల దుర్వినియోగం పై విచారణ చెయ్యాలి.భారత ప్రభుత్వ ప్రసాద్ పథకానికి సంబంధించి పర్యాటక శాఖ సివిల్ పనుల కోసం విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై తక్షణ విచారణను చేపట్టాలి..2025 ఏప్రిల్ 30న ఆంధ్రప్రదేశ్‌లోని సింహాచలం దేవస్థానం విశాఖలొ చందనోత్సవం పండుగ నిర్వహించిందని మరియు ఆ పండుగ సమయంలో ప్రసాద్ పథకం (తీర్థయాత్ర పునరుజ్జీవనం మరియు స్పిరిచ్యువల్ ఆగ్మెంటేషన్ డ్రైవ్) కింద కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇటీవల నిర్మించిన రిటైనింగ్ వాల్ కూలిపోవడం వల్ల ఒక పెద్ద విషాదం సంభవించింది...దీని కారణంగా 7 మంది అమాయక యాత్రికులు ప్రాణాలు కోల్పోయారని మరియు అనేక మంది తీవ్రంగా గాయపడ్డారని నేను బరువెక్కిన హృదయంతో మీ దృష్టికి తీసుకువస్తున్నాను..అధికారిక అనుమతులు లేకుండా మరియు ఆలయ మాస్టర్ ప్లాన్‌ను ఉల్లంఘించి ఈ నిర్మాణంనిర్మించబడింది..కేంద్ర ప్రభుత్వ నిధులతో పర్యాటక శాఖ ప్రసాద్ పథకం కింద అక్రమ పనులు నిర్వహించిన పర్యాటక శాఖ అధికారులు వారి అవకతవకలను కనుగొనడానికి సి వి సి స్థాయిలో వివిక్త విచారణ జరపాలి.భాద్యులు ను నిర్ధారించాలని మరియు ఈ ప్రాజెక్టులో కోట్లాది రూపాయలకు పైగా డబ్బు నష్టం జరిగినందున బాధ్యుల నుండి డబ్బు నష్టాన్ని వసూలు చేయడంతో పాటు క్రమశిక్షణా మరియు క్రిమినల్ చర్యలు తీసుకోవాలి.వైజాగ్ లొ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ కూడా యాత్రి నివాస్‌లో కేవలం పునరుద్ధరణ మరియు అప్‌గ్రేడేషన్ కోసం 8.6 కోట్ల నుండి 13.5 కోట్లకు సవరించిన అంచనా మార్పులను చేసిందిఅ.జీవీఎంసీ లొ జి20 సమ్మిట్ పనులో దాదాపు 150 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు.స్మార్ట్ సిటీ అభివృద్ధికి కేటాయించిన వందల కోట్ల రూపాయలు పనుల్లో అక్రమాలు అవినీతి జరిగింది.ఈ పనులలో దేనిపైనా నేటికీ నాణ్యతా తనిఖీలు జరగకపోవడం గమనించదగ్గవిషయం. ప్రజాధనం తీవ్రంగాప్రభావితమవుతున్నందున ఈ విచారణ పూర్తయ్యే వరకు తదుపరి నిధులు విడుదలకు అనుమతి ఇవ్వబడకుండా చూడాలి విచారణ పెండింగ్‌లో ఉన్న పనులు కు చెల్లింపులు వాటి బిల్లులను నిలిపివెయ్యాలని కోరుతున్నాను..

## కుట్టుమిషన్ల కుంభకోణం పై విచారణ జరిపించాలి

### ఆర్డీవో భవానీ శంకర్‌కి వినతి పత్రం

ప్రజా భూమి విశాఖపట్నం



విశాఖపట్నం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా ఆర్డీవో భవానీ శంకర్ కి కుట్టుమిషన్ల కుంభకోణం జరిగిందని వస్తున్న ఆరోపణలు పై విచారణ గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా పూర్తి స్థాయి విచారణ జరిపి కుంభకోణం లో జరుగుతున్న అవినీతిని బయటపెట్టి బీసీ మహిళలకు న్యాయం జరిగేలా చూస్తారని కోరారు.రమణి కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యతరగతి బీసీ మహిళలకు, ఆర్థికంగా వెనకబడిన వర్గాలుకు,జీవన ఉపాధి కోసం ప్రభుత్వం వారు కుట్టు మిషన్లు శిక్షణలో ఏర్పాటుచేసి కుట్టు మిషన్లు ఇవ్వడానికి జరిగిన పథకంలో సుమారు 150 కోట్ల రూపాయల భారీ కుంభకోణం స్కాం జరిగినట్టు కూటమి ప్రభుత్వం జరిపినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు 175 నియోజకవర్గాల్లో మూడు నుంచి ఐదు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, అందులో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇస్తామని చెప్పి 45 రోజులు గడిచిన 50 నియోజకవర్గాల్లో కూడా ఇప్పటికీ శిక్షణ మొదలు కాలేదు.ఈ పేరు చెప్పి కోట్లు కొల్లగొట్టే ప్రయత్నం సాగుతుందని ,ఇందులో మొదటి నుంచి కూడా జరిగిన టెండర్ లో కొన్ని అనుమానాలు ఉన్నాయి.టెండర్ పాల్గొన్న ఎల్ 1 కు కేవలం 5% పని మాత్రమే అప్పగించి ఎల్ 2, ఎల్ 3 కి సుమారు 95 శాతాన్ని పని అప్పగించడం. తక్కువ నాణ్యత గల మిషన్లను తీసుకువచ్చి 4300 విలువ చేస్తుందని చెప్పడం.కుట్టు మిషన్ కొనుగోలు చేసి, ఒక వ్యక్తి ట్రైనింగ్ గాను కాంట్రాక్టర్ అవుట్సోర్సు కు 3000 రూపాయలు కేటాయించారు. ఒక లక్ష మందికి 7300 చొప్పున 73 కోట్లు ఖర్చు అవుతుంది, కానీ 254 కోట్లు రూపాయలు బడ్జెట్ మంజూరు చేశారు.తొలుత 100 కోట్లతో ప్రతిపాదించిన ఈ శిక్షణ పథకం 257 కోట్లకు పెంచి సుమారుగా 150 కోట్లు తేడా తో భారీ అవినీతికి పాల్పడ్డారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పద్మారెడ్డి,శశికళ,మాజీ మహిళా జోనల్ ఇంచార్జ్ పీలా వెంకట లక్ష్మి గారు,దక్షిణ,ఉత్తర, నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు బంగార అమ్మ,పప్పల సునీత,జోష్నా, శ్రీదేవివర్మ,శ్రీదేవి ,సుశీల,రామలక్ష్మి,నాగమణి,శిరీష,తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షులుగా కెకె రాజు

అభినందనలు తెలియజేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

ప్రజాభూమి విశాఖపట్నం



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన కెకె రాజు ఈ రోజు గాజువాకలో మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కెకె రాజుని మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, రాజాన వెంకట రావు, మహమ్మద్ గౌస్, భూపతిరాజు శ్రీనివాస రాజు, పల్లా పెంటారావు, మంత్రి శంకర నారాయణ, జీలకర్ర నాగేంద్ర, చిక్కాల సత్యనారాయణ, బోని శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే ప్రసవాలు జరిగే టట్లు ప్రోత్సహించాలి

### డాక్టర్స్ శ్రీకాంత్, నాగార్జున

ప్రజాభూమి ముద్దనూరు



మండల పరిధిలోని గ్రామాలలోని గర్భిణి మహిళలు నూరు శాతం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ని ప్రసవాలు జరిగేటట్లు చూడాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్స్ శ్రీకాంత్ నాగార్జున స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా నోడల్ అధికారి శోభకుమారి అధ్యక్షతన ఆశా వర్కర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రతినెల ఎన్ సి డి, సిడి, నూరు శాతం గర్భిణీ స్త్రీల సర్వేలు పూర్తి చేయాలన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలను గుర్తించి సంబంధిత ఏఎన్ఎం లకు సమాచారం ఇవ్వాలని ఆశ వర్కర్లను ఆదేశించారు. చిన్న పిల్లలను గుర్తించి విద్యాభ్యాసానికి, అంగన్వాడి కేంద్రాల్లో జరిగే కార్యక్రమాలకు హాజరు పరుస్తూ న్యూట్రిషన్ డేస్ తప్పకుండా హాజరయ్యే విధంగా ప్రోత్సహిస్తూ ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు,ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ శోభా కుమారి, స్టాఫ్ నర్స్ రమాదేవి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్ ఓబులేష్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఉపాధి హామి తో కూలీలకు ఆర్థిక ఊతమిద్దాం..పని కోరిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలి..

**కూలీలకు కనీస వేతనం రూ.307 కల్పించాలి..**
**మూడువేల పంట కుంటల నిర్మాణం చేపట్టాలి..**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జాతీయ ఉపాధి హామి పథకం ద్వారా పని కోరిన కూలీలకు ఈ ఏడాది జిల్లాలో 80 లక్షల పనిదినాలను కల్పించాలనే లక్ష్యాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, కూలీలకు 307 రూపాయల కనీస వేతనం కల్పించి ఆర్థిక ఊతం ఇవ్వాలని మూడు వేల పంట కుంటల తో పాటు నాలుగు వేల ఎకరాలలో ఉద్యాన పంటల పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు.



జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం ద్వారా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధి హామి పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆకస్మికంగా తనీఖీ చేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి సమీపంలో అమృత సరోవర్ చెరువు పనులను, కంచికచర్లలో పంట కుంట, ఫీడర్ చానల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఉదయం మోటార్ బైక్‌పై సుడిగాలి పర్యటనతో ఉపాధి హామి పనులను పరిశీలించిన అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామి పథకం ద్వారా చేపట్టిన పనులు అత్యంత పారదర్శకత నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది కూలీలకు 80 లక్షల పని దినాలను కల్పించాలన్నది లక్ష్యం కాగా ఇప్పటి వరకు 25 లక్షల పని దినాలను కల్పించడం జరిగిందన్నారు. ఉపాధి హామి ద్వారా మూడు వేల పంట కుంటలను నిర్మించాలని లక్ష్యంగా నిర్థేశించామని, పంట కుంటల నిర్మాణం పూర్తి చేయాలని పంట కుంటల నిర్మాణం వలన కురిసిన వర్షపు నీటిని రైతులు నిల్వ చేసుకుని మొక్కల పెంపకానికి ఉపయోగించుకోవడంతో పాటు భూగర్భ జలాల పెంపుకు ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. చేపట్టిన పనుల ద్వారా కూలీలకు ప్రభుత్వం నిర్థేశించిన 307 రూపాయల దినశరి వేతనం తప్పనిసరిగా లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండు వేసవిని దృష్టిలో పెట్టుకుని వేకువజామునే పనులు మొదలు పెట్టి 10 గంటల సమయానికి పనులను నిలిపి వేయాలన్నారు. పనులు నిర్వహిస్తున్న ప్రదేశాలలో కూలీలకు వేసవి షేడ్‌లను, త్రాగునీరు ఏర్పాటు చేయాలని, అత్యవసర మందులతో కూడిన మెడికల్ కిట్లను ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామి పనులలో భాగంగా అమృత సరోవర్ చెరువుల తవ్వకం, కందకాల తవ్వకం, రూఫ్ వాటర్ హర్వెస్టింగ్ స్ట్రక్చర్ల నిర్మాణం, కమ్యూనిటీ సోప్ పిట్ల నిర్మాణం, చెరువు, కాలువ గట్లపై మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. మల్లె, గులాబి పూల తోటలు, మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి దానిమ్మ, నేరేడు, ఆపిల్‌బేర్, మునగ, పామాయిల్ వంటి పండ్ల తోటలు పండిరచే ఉద్యాన రైతులు పంట కుంటలను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే తక్షణమే పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామి ద్వారా రైతులకు ఆర్థిక ఊతం కల్పించడంలో జిల్లాను అగ్రగామిగా నిల్పి ప్రభుత్వం ఆశించిన ఫలితాలను సాధించడంలో అధికారులు సిబ్బది సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఉపాధి హామి పనుల పరిశీలనలో కలెక్టర్ వెంట జాతీయ ఉపాధి హామి పథకం ప్రాజెక్టు డ్కెరెక్టర్ ఎ. రాము, నందిగామ ఆర్‌డివో కె. బాలకృష్ణ, కంచికచర్ల యంపిడివో బి. లక్ష్మీకుమారి, ఏపిడి వెంకటేశ్వరరావు,ఎపివోలు ప్రమీళ, రమాదేవి, ఇంజనీరింగ్ కన్సల్‌టెంట్స్ సతీష్ చంద్ర, జనార్ధన్ ఉపాధి హామి సిబ్బంది ఉన్నారు.

## జగన్ నిర్వాకంతో అంధకారంలో ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తు

### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వాకంతో కడప వైయస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారడం జరిగిందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా 2020 లో యూనివర్సిటీ ని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగిందన్నారు.భారతి సోదరుడిని రిజిస్ట్రార్ గా నియమించి ,తమ కార్యకర్తలకు ఉద్యోగాలివ్వుటకు యూనివర్సీటిని హడావుడిగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగిందన్నారు.జూన్ కు మొదటి బ్యాచ్ విద్యార్థుల కోర్స్ ముగుస్తున్నా యూనివర్సి టీకి అనుమతి ఆర్కిటెక్చర్ కౌన్సిల్ అఫ్ ఇండియా అనుమతిఇవ్వలేదన్నారు.అధికారంలో వున్న నాలుగేళ్లు అనుమతులకు దరఖాస్తు చేయలేదని, యూనివర్సిటిని ఎవరు ప్రారంభించినా విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా సమస్యను పరిష్కరించాలని మంత్రి నారా లోకేష్ ను తాను కోరడం జరిగిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆ కాలేజీని స్టెబిలైజ్ చేయాలన్న కాని పరిస్థితిలో ఉందన్నారు. ఈరోజు 64 మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పోవడానికి కారణం మాజీ ముఖ్యమంత్రి అన్నారు. విద్యార్థులు భవిష్యత్తు పై ఆందోళన చెందుతున్నాం న్నారు. ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, వారికి మేలు జరిగే విధంగా చేస్తామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారన్నారు.

## సుగవాసి పాలకొండ్రాయుడు మృతి కాపు జాతికి తీరని లోటు :జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్

ప్రజాభూమి ,రాయచోటి



జిల్లాలోనే కాకుండా రాయలసీమలో గొప్ప రాజకీయ నాయకుడు సుగవాసి పాలకొండ్రాయుడు అని ఆయన మృతి కాపు జాతికి తీరని లోటని జనసేన పార్టీ పులివెందుల నియో జకవర్గ సీనియర్ నేత, ఛలో పీఠా పురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ అన్నారు.ఆయన మరణ వార్త విన్న దాసరి రవిశంకర్ రాయ చోటికి బయలు దేరి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సంద ర్భంగా రవిశంకర్ మాట్లా డుతూ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడుగా,రాజంపేట మాజీ ఎంపీగా ,రాయచోటి మాజీ ఎమ్మెల్యేగా పనిచేసిన సుగవాసి పాలకొంద్రా యుడు రాయచోటి నియోజ కవర్గ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయ మన్నారు.ప్రజా నాయకునిగా,కడప జిల్లా లోనే కాకుండా రాయలసీమ ప్రాంతంలో పేరున్న ముఖ్య నేత పాలకొంద్రా యుడని కొనియాడారు. ముఖ్యంగా జిల్లాలో ఏకైక కాపు నాయ కులుగా జాతి కోసం ఎంతో సేవ చేశారని చెప్పారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి గా పని చేస్తున్న సుగవాసి బాల సుబ్రహ్మణ్యం టి టి డి దేవ స్థానం మాజీ డైరెక్టర్ గా పని చేసిన సుగ వాసి ప్రసాద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాలకొండ్రాయుడు ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని కోరుకుంటున్నానని చెప్పారు.

## ఎస్ ఐ మద్దిలేటి ని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు మిద్దె మురళి

ప్రజాభూమి, పులివెందుల(తొండూరు)



తొండూరు మండలం ఎస్ ఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మద్దిలేటి ని తొండూరు మండ ల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మిద్దె మురళి,మిద్దె వేణు గోపాల్ లు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలు వాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొండూరు మండలంలోని అన్ని గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని వారు కోరారు.అనంతరం ఎస్సై మద్దిలేటి మాట్లాడుతూ గ్రామాలలో చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు వాటిని పెద్దవి చేసుకో కుండా తమ దృష్టికి తీసుకుని వస్తే వాటికి తగ్గ పరిష్కారాలు చూసి పరిష్కరిస్తామని ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమం లో జంగం బాలు, కణంపల్లి జాషువా పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాలలో భాగంగా గజ వాహన మహోత్సవం

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారి గారి ఆరాధన గురుపూజ మహోత్సవాలలో భాగంగా నిన్న రాత్రి గజవహన సేవ శ్రీ మాత గోవిందమాంబ సమేత వీర బ్రహ్మేంద్ర స్వాములవారు ఉత్సవము ఘనంగా నిర్వహించారు. సుదుర ప్రాంతాల నుండి బ్రహ్మంగారి భక్తులు ఇరుమూడితో కాలినడకన మరియు వహనాలలో వచ్చి భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకొని రథోత్సవం కార్యక్రమం అనంతరం మహానైవేద్యం తో తిరుగు ప్రయాణం. ఈ మూడురోజుల పాటు ప్రతి అన్నధాన సత్రాలలో మూడు పూటలా ఉచిత అన్నదానం జరుగును. ఆరాధన కు వచ్చే భక్తులు వీటిని సద్వినియోగం చేసుకోగలరు...



## యర్రావారిపాలెంలోసబ్సిడీ ద్వారా రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజాభూమి, చంద్రగిరి:





నియోజకవర్గ కేంద్ర పరిధిలోని యర్ర వారి పాలెం మండలంలో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఫోటో మీ నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు ఘన స్వాగతం ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నానిమాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వపాలనలో ఐదు సంవత్సరాలలో వ్యవసాయ శాఖను రైతులను గాలికి వదిలేసారని అన్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను, ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, పార్టీలకు అతీతంగా మండలంలోని రైతులందరికీ, పనిముట్లు పంపిణీ, పశువుల దాణా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. యర్రావారిపాలెం మండలంలో సుమారు 4లక్షల 36 వేల రూపాయల పైగా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతులకు పనిముట్లు పంపిణీ చేసినట్టు తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గంలో రైతులు పడుతున్న కష్టాలను అసెంబ్లీలో ప్రస్తావించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చమనాయుడు దృష్టికి తీసుకువెళ్లినట్లు రైతులకు వివరించారు.కూటమి ప్రభుత్వం రైతు కష్టాలను దృష్టిలో ఉంచుకొని యర్రావారిపాలెం మండలంలోని 50 మంది రైతులకు సబ్సిడీ రూపంలో 50 వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు.రైతు కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని, రైతుల కష్టాలు నాకు తెలుసు అనిఅన్నారు.ప్రకృతి వ్యవసాయాన్ని కొనసాగించాలని రైతులకు పిలుపుఇచ్చారు.యర్రావారిపాలెం మండలంలో 430 గోకులం షెడ్లను మంజూరు చేసినట్లు రైతులకు తెలిపారు.వేసవిని దృష్టిలో పెట్టుకొని, పాడి రైతుల కష్టాలు తెలుసుకొని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో మరో ముందు అడుగు వేసి సబ్సిడీలో పశువుల దానాను రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు.యర్రావారిపాలెం మండలంలో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 370 పశువుల దాణా బ్యాగ్ లను మంజూరు చేసిందన్నారు.పశువుల దాణా 50 కేజీల బస్తా ధర రూ"1100 లు,ప్రభుత్వం రాయితీ సబ్సిడీ పోను రైతులకురూ" 555 లకు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే పులివర్తి నానితెలిపారు.ఈ నెలాఖరిలో అన్నదాత సుఖీభవ 20,000 రూపాయల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని తెలిపారు. అనంతరం రైతులకు వ్యవసాయ పనిముట్లను , పశువుల దాణాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎంపీ మహేష్ కుమార్ ఆదేశం**

ప్రజాభూమి ప్రతినిధి, ఏలూరు



ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం ఉదయం స్థానిక క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి ఎంపీ మహేష్ కుమార్ అర్జీలు స్వీకరించారు. పలువురు వ్యక్తిగత, మరికొందరు సామాజిక సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ప్రజల నుంచి తనకు వచ్చిన అర్జీల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిధులతో సంబంధం ఉన్న సమస్యల పరిష్కారానికి అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదన నివేదిక పంపించాలని అధికారులకు సూచించారు.

## కోలాహలంగా గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు





ప్రజాభూమి, వేలేరుపాడు

రుద్రమ్మ కోటలో కొనసాగుతున్న మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని మూడవరోజు భక్తజనులు గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకోవడం లో నిమగ్నమయ్యారు. గ్రామంలో ఆదివారం ప్రారంభమైన ఈ జాతర మహోత్సవం మూడవ రోజు సైతం అదే భక్తజన సందోహం మధ్య అంగరంగ వైభవంగా కొనసాగుతూ ఉంది. ఈ మహోత్సవాన్ని స్వయంగా తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుంచి గ్రామానికి చెందిన ఎంతో మంది భక్తులు గ్రామానికి చేరుకున్నారు. వారంతా ఆనవాయితీగా గ్రామ దేవతలకు చెల్లించాల్సిన మొక్కలను వరుస క్రమంలో అనునిత్యం చెల్లించుకుంటున్నారు. ఈ విధంగా వచ్చిన భక్త జనులంతా వారి వారి బంధువుల గృహాలలో ఆవాసం ఉంటూ నిత్యం జరుగుతున్న జాతర మహోత్సవాన్ని తిలకిస్తున్నారు. ఈ విధంగా జరుగు ఈ మహోత్సవ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భక్త కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## ఘనంగా మధుగిరి మారెమ్మ ఉత్సవాలు

### -ప్రత్యేక పూజల్లో మున్సిపల్ చైర్మన్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని కట్టకింద వాల్మీకి వీధిలో గల మధుగిరి మారెమ్మ ఉత్సవాలు, దీపాల మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దేవాలయంలో మూలవిరాట్ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, అలంకరణ సామాగ్రితో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ పూజారి అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అదేవిధంగా కోరిన కోర్కెలు తీరిన భక్తులు దీపోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మధుగిరి మారెమ్మ అమ్మవారి కరుణా కటాక్షాలు, చల్లని దీవెనలు అందరిపైన ఉండాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి అధ్యక్షులు వెంకటరమణప్ప, వైటిపి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు ఆదినారాయణప్ప, రాయల్ గోపాల్, ఆకులు సూరి, వైటిపి రాము, రవి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే మెరుపు సమ్మెకు సిద్ధం

### - ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి జగదీష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే మెరుపు సమ్మెకు సిద్ధమవుతామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జగదీష్ పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం పారిశుద్ధ్య కార్మికులు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి స్థానికంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పలు రకాలుగా ఆందోళన కార్యక్రమాలను చేపట్టి పాలకులకు, అధికారులకు వివరించడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఇంతవరకు ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయంగా కార్మికులకు రావాల్సిన హెల్త్ క్లైమ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు మృతి చెందిన, 60 సంవత్సరాలు దాటిన కార్మిక కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఇప్పటివరకు బకాయి ఉన్న పి ఎఫ్, ఈఎస్ఐ నిధులను ఆయా సంస్థలకు జమ చేయాలన్నారు. కార్మికులు విధులు నిర్వహించాలంటే వారికి పనిముట్లు చాలా ముఖ్యమన్నారు. అలాంటి పనిముట్లను ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. వెంటనే కార్మికులకు ఇవ్వాల్సిన పనిముట్లు, ఏకరూప దుస్తులు, చెప్పులు, కొబ్బరినూనె వెంటనే ఇవ్వాలన్నారు. వీటితోపాటు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఏ క్షణంలోనైనా తాము విధులను బహిష్కరించి మెరుపు సమ్మెలోకి వెళ్తామన్నారు. అనంతరం మున్సిపల్ ఆరోగ్య అధికారి శోభన్ రెడ్డికి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు మల్లికార్జున, రామచంద్ర, రంగనాథ్, గుర్నాథ్, కవిత తదితరులు పాల్గొన్నారు.




## అభయాంజనేయ స్వామి ఆలయంలో భోజనశాల నిర్మాణం- ఎంపీ నిధులు రూ.35 లక్షలు కేటాయింపు.

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి..**
**దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్..**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



భక్తుల విజ్ఞప్తి మేరకు అభయాంజనేయ స్వామి ఆలయంలో భోజనశాల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. పెదపాడు మండలం అప్పన్నవీడులో కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం సందర్శించారు. అభయాంజనేయ స్వామి వారిని దర్శిం చుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాలను ఎంపీ మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు అందజేశారు. అనంతరం ఆలయం సమీపంలో భోజనశాల నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని ఎమ్మెల్యేతో కలిసి ఎంపీ సందర్శించారు. భక్తులకు అన్నదానం నిర్వహించ డానికి వీలుగా భోజనశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని భక్తులు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ తన ఎంపీ నిధుల నుంచి రూ.35 లక్షలు భోజనశాల నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు భక్తుల హర్షధ్వానాల నడుమ ప్రకటించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి భోజన శాల నిర్మాణ పనులు ప్రారంభి స్తామని స్పష్టం చేశారు. భోజనశాలకు సౌర శక్తితో విద్యుత్, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి ప్రారంభించి భారీ మెజారిటీతో ఘనవిజయం సాధించారని తెలిపారు. అలాగే దెందులూరు నియోజకవర్గంలో ఎంపీ నిధుల నుంచి తొలి అభివృద్ధి పనులను అభయాంజనేయ స్వామి ఆలయం నుంచి ఎంపీ మహేష్ కుమార్ ప్రారంభిస్తున్నారని, దీనికి ఎంపీ మహేష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. భోజనశాలతో పాటు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ గారపాటి రామసీత, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మారిన రహదారుల రూపురేఖలు

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి..**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల రూపురేఖలు మారాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జిల్లాస్థాయి అధికారులతో ఎంపీ మహేష్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఇంకా అభివృద్ధి చేయాల్సిన రహదారులకు అవసరమైన నిధుల మంజూరు నిమిత్తం అంచనాల రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనల నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. రహదారుల అభివృద్ధి పనులను వేగవంతం చేయడంలో సమర్థవంతంగా ఆర్ అండ్ బి శాఖ అధికారులు పనిచేశారని అభినందించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు అధికారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని సీడాప్ అధికారులకు సూచించారు. అధికారులు సమర్థవంతంగా పనిచేస్తేనే తనతో పాటు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఎంపీ తెలిపారు. జిల్లాలోని కొన్ని శాఖల అధికారులు తమ పద్ధతి మార్చుకోవడం లేదని, విధి నిర్వహణలో బాధ్యతా రాహిత్యంగా పనిచేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులతో సమీక్ష సమావేశం అనంతరం ఎంపీ ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొయ్యలగూడెం తహసిల్దార్ సక్రమంగా పనిచేయడం లేదని, పని నిమిత్తం వెళ్తే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పలు రైతులు ఎంపీ మహేష్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. సదరు తహసిల్దార్ సక్రమంగా పనిచేయకపోతే ఇంటికి వెళ్లాల్సి వస్తుందని ఎంపీ మహేష్ కుమార్ హెచ్చరించారు. సమీక్ష సమావేశానికి ఆర్ అండ్ బి డిప్యూటీ ఈఈలు ఎం.గోవింద మోహన్, సిహెచ్. విజయ్ శేఖర్, ఈఈ వై.వి కిషోర్ బాబుజి, ఎస్.ఈ పి. భరతరత్నం, పంచాయతీరాజ్ ఎస్.ఈ ఎంవి రమణమూర్తి,, నీటి యజమాన్య సంస్థ జిల్లా పిడి కే.వెంకట సుబ్బారావు, భూగర్భ జలశాఖ ఇన్చార్జి డిడి సిహెచ్.వెంకటరావు, సీడాప్ జేడీఎం కె. పార్థసారథి, ఏపీఎస్ఎస్డిసి డీఎస్డీవో ఎన్.జితేంద్ర, పాల్గొన్నారు.

## దంతులూరి నారాయణరాజు 127 వ జయంతి వేడుకలు

భీమవరం ప్రజాభూమి



స్వాతంత్ర సమరయోదుడు, మాజీ శాసన సభ్యులు దంతులూరి నారాయణరాజు 127 వ జయంతి వేడుకలు మంగళవారం దంతులూరి నారాయణరాజు కళాశాలలో ఘనంగా ప్రిన్సిపాల్ జి. మోజెస్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు ముందుగా కళాశాల ఆవరణలోని నారాయణరాజు విగ్రహానికి పాలకవర్గంతోపాటు అద్యాపక, అద్యాపకేతర సిబ్బంది పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గ అధ్యక్షులు గోకరాజు వెంకట నరసింహ రాజు మాట్లాడుతూ దంతులూరి నారాయణ రాజు సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచు కోవాలని అన్నారు. కళాశాల పాలకవర్గ ఉపాధ్యక్షులు జి.పాండు రంగరాజు మాట్లాడుతూ దంతులూరి నారాయణరాజు గారు పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు గానూ అయన చేసిన సేవలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు. నారాయణరాజు గారి ఆశయాలకు అనుగుణంగా కేవలం సాంప్రదాయ కోర్సులే కాకుండా సాంకేతిక, ప్రొఫేషనల్ కోర్సులకు అదిక ప్రాదాన్యత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో సంబందింత రంగాలలో వివిద కళాశాలలను ప్రారంబించడమైనద న్నారు. ఇందులో భాగంగా ఈ విద్యాసంవత్సరం నుండి బి.యస్.సి నర్సింగ్ కళాశాలను ప్రారంబిస్తున్నామ న్నారు. కళాశాలలో చదివే ప్రతీ విద్యార్దికి ఉద్యోగ అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో పేరొందిన అనేక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చు కొని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు. కళాశాల మరొక పాలకవర్గ ఉపాధ్యక్షులు సి.హెచ్ శ్రీనివాస రాజు (బోసు) మాట్లాడుతూ ఆర్థికంగా బలహీనంగా ఉన్న మెరిట్ విద్యార్థులను కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వారికి ఫీజు రాయితీలను అంగవైకల్యం కలిగిన వారికి పరీక్ష ఫీజు మినహాయింపును ఇస్తున్నమని తెలిపారు. కళాశాల అసోసియేషన్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ ఆర్.రామకృష్ణంరాజు మాట్లాడుతు దంతులూరి నారాయణరాజు ఆశయాలను దృష్టిలో పెట్టుకొని కళాశాలను పాలకవర్గ అధ్యక్షులు గోకరాజు వెంకటనరసింహరాజు ముందుకు నడుపుతున్నారని అన్నారని అలాగే ఇటు వంటి విద్యాసంస్థలో సేవ చేసే భాగ్యం కలగటం నాకు చాలా ఆనందదాయకం అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు దంతులూరి నారాయణరాజు , ఎ. సురేంద్ర, పి.సంజీవరావు ఫిజికల్ డైరెక్టర్ డా.బి.వి నరసింహరాజు, వివిధ విభాగాల అధిపతులు , అద్యాపక వఅధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాల వేళ అత్యంత అప్రమత్తంగా ఉండాలి.

**ప్రజలకు జాగ్రత్తలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ కలెక్టర్ వినోద్ కుమార్.వీ.**

**- జిల్లాలో పలు చోట్ల పిడుగులు పడే అవకాశం**

**- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు, టవర్స్, పోల్స్, పాలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ ఉండరాదు**

**- సురక్షితమైన భవనాల్లో ప్రతి ఒక్కరూ ఆశ్రయం పొందాలని సూచన**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



వర్షాల వేళ ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. సూచించారు. ఏపీ విపత్తుల సంస్థ సూచనల మేరకు జిల్లాలో పలు చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడేప్పుడు చెట్లు, టవర్స్, పోల్స్, పొలాలు, బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ ఉండరాదన్నారు. సురక్షితమైన భవనాల్లో ప్రతి ఒక్కరూ ఆశ్రయం పొందాలని, వర్షాల వేళ అందరూ తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

**ఉరుములు, పిడుగుపాటు సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు..చేయవలసినవి..** వాతావరణ సూచనలను గమనించి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్నప్పుడు బయట పనులు, కార్యక్రమాలు వీలైనంత వరకు ఆపుకోవలెను– పొలాల్లో పని చేసే రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పని చేసే వారు, పశుకాపరులు, గొర్రెల కాపరులు, సురక్షితమైన భవనాలలోకి వెళ్ళాలి– బహిరంగ ప్రదేశాలలో ఉన్నట్లయితే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి లేకుంటే రబ్బరు చెప్పులను ధరించి చెవులను మూసుకొని మోకాలిపై కూర్చోవాలి– ఇంట్లో ఉన్నట్లయితే కిటికీలు, తలుపులు మూసివేయాలి. ఉరుముల శబ్దం ఆగిపోయిన తర్వాత కూడా 30 నిమిషాల వరకు ఇంట్లోనే ఉండి రక్షణ పొందండి.– పిడుగు బాధితుడిని సత్వరమే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించవలెను

**చేయకూడనివి..–** ఉరుములు, మెరుపులు సంభవించినప్పుడు చెట్ల క్రింద, చెట్ల సమీపంలో, టవర్లు, చెరువుల దగ్గర ఉండరాదు– బహిరంగ ప్రదేశాలలో ఉన్న షెడ్లు, ఇంటి పైన ఇతర చిన్న నిర్మాణాలలో ఉండరాదు– ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర పరికరాలు, చార్జ్ ఫోన్లు/మొబైల్స్ వినియోగించరాదు.– పిడుగుల సమయంలో స్నానం చేయడం, చేతులను కడగటం, నీటిలో ఉండటం లాంటివి చేయరాదు.– మోటరు సైకిళ్ళు, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, ట్రాన్స్ ఫార్మర్స్ కు వ్రేలాడుతున్న విద్యుత్ తీగలకు మరియు ఇతర ఇనుప వస్తువులకు దూరంగా ఉండాలి

## ది రాజమండ్రి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు చిట్టా బత్తుల నాగబాబు...

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ది రాజమండ్రి నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులుగా చిట్టాబత్తుల నాగబాబు ని అలజంగి దేవుడు ని గౌరవంగా సత్కరించి కమిటీలోకి తీసుకోవడం జరిగింది. అలాగే ముఖ్య సలహాదారులగా తాతపూడి నానిసుందరపల్లి సత్యనారాయణ
జామి వరప్రసాద్ తాడివలస రవికుమార్ పులకుర్తి చంద్రశేఖర్
బలగం కిరణ్ రాజాన చిరంజీవి అలాగే ఆర్గనైజింగ్ మెంబెర్స్ ని తీసుకోవడం జరిగింది అలాగే ఈరోజు జనరల్ బాడీ మీటింగ్ లో అడహాక్ కమిటీ వారు మాకు అందజేసిన డబ్బులు సభ్యులు సభ్యత్వాలు వివరించడం జరిగింది అలాగే చావాస్ కంపెనీ వారు ద్వారా సెమీనార్ ఏర్పాటు చేయడం జరిగింది అలాగే ఇతర విషయాలు పై చర్చించడం జరిగింది బుధవారం ఈ సమావేశాన్ని కి విచ్చేసి విజయవంతం చేసిన సంఘ పెద్దలకు సంఘ సోదరులకు యువతకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు.

# కొండూరులో కార్డెన్ సర్చ్.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్ఐ నరేంద్ర .

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలోని కొండూరు గ్రామంలో మంగళవారం ఉదయం కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండూరు ఎస్సీ కాలనీ, బీసీ కాలనీలతోపాటు పలు ప్రాంతాల్లో ఎస్సై నరేంద్ర తన సిబ్బందితో పలు ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. అనుమానితుల ఇళ్ళను ఆమూలాగ్రంగా పరిశీలించారు. అనుమానిత వస్తువులు ఏమైనా ఉన్నాయేమోనని తనిఖీలు నిర్వహించారు. ట్రబుల్ మాంగర్స్ ను గుర్తించారు. వారు గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిస్తున్నారా అని ఆరా తీశారు. రౌడీ షీటర్ల ఇళ్ళను ఆమూ లాగ్రంగా పరిశీలించారు. కర్ణాటక మద్యం అమ్ముతున్న వారి ఇళ్లను పరిశీలించి ఇకపై కర్ణాటక మద్యం జోలికి వెళ్లరాదని హితవు పలికారు. అనంతరం ప్రజలతో మమేకమై లా అండ్ ఆర్డర్స్ సమస్యలు ఏవైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై నరేంద్ర మాట్లాడుతూ, మహిళలు ఆడపిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు, మహిళలపై అత్యాచారాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆత్మహత్యకు ప్రేరేపించే కారణాలను వివరించారు. ఆత్మహత్యల వల్ల సమస్యకు పరిష్కారం దొరకదన్నారు. ఈ సందర్భంగా ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్లకు ఎస్సై కౌన్సిలింగ్ ఇచ్చారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరిగితే ఎంతటి వారికైనా శిక్షలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్య కలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సాధ్యమైనంతవరకు ప్రజలు ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవసరాన్ని బట్టి ఇళ్ళ ముందు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా పలు ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సర్ఫుద్దీన్, పోలీసులు పాల్గొన్నారు.

# 20 న సమ్మెలోకి ఆశా వర్కర్లు

## - పీహెచ్సీ వైద్యాధికారికి నోటీసులు అందజేత

ప్రజా భూమి, లేపాక్షి:



లేపాక్షి మండల పరిధిలోని ఆశా వర్కర్లు ఈనెల 20న సమ్మెకు వెళుతున్నట్లు పి హెచ్ సి వైద్యాధికారి వెంకట చిరంజీవికి సమ్మె నోటీసులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆశా వర్కర్లకు 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలన్నారు.ఆశా వర్కర్లను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలన్నారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలన్నారు. చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలన్న డిమాండ్లతో కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈనెల 20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో మండల ఆశా వర్కర్లందరూ పాల్గొంటామని పేర్కొన్నారు. కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తల నాయకులు రాధమ్మ, పద్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# కంచి సముద్రం అంగన్వాడీ కేంద్రంలో కిశోర బాలికావికాసం

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలో ని కంచిసముద్రం పంచాయతీ కేంద్రం లో ని అంగన్వాడీ కేంద్రం లో కిషోర్ వికాసం అనే కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ, కిషోర్ బాలికల సాధికారత మన అందరి బాధ్యత అన్నారు. కంచి సముద్రం పంచాయతీ పరిధిలో ని కిషోర బాలికలు ఆరోగ్యం గా ఉండేందుకు పలు సూచనలు సలహాలను అందజేశారు.వారు తీసుకోవాల్సి న జాగ్రత్త ల గురించి, ఆహారపు అలవాట్లపై అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ కార్యకర్తలు శాంతమ్మ,రూప, శశికల, సుజిత, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని శవం లభ్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రైల్వే స్టేషన్ పరిసర గుర్తుతెలియని మగ వ్యక్తి శవం లభ్యమైనట్లు రైల్వే పోలీసులు తెలిపారు. రైల్వే పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం ఉదయం హిందూపురం పట్టణంలోని రేషం కాలనీ, రెండవ కాలనీకి మధ్యలో ఉన్న రైల్వే ట్రాక్ పై పక్కన చెట్లపొదల్లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభ్యమైందన్నారు. ఆ వ్యక్తి వయసు సుమారు 55 నుండి 60 సంవత్సరంగా ఉంటుందని, ఆ వ్యక్తి రైలు ట్రాక్ దాటేటప్పుడు ఏదో రైలు ఢీకొనడంతో కలిగిన గాయాలతో మృతి చెంది ఉంటారని తెలిపారు. శవం గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉందని, పూర్తిగా కుళ్ళిపోయి దుర్వాసన వస్తున్నట్లు చెప్పారు. మృతుడు హిందూపురం పరిసర ప్రాంతాలకు చెందిన వ్యక్తి ఉంటారని పోలీసుల అభిప్రాయపడ్డారు. మృతుడు ఐదు అడుగులు ఎత్తు, చామన ఛాయ రంగు, తెలుపు నలుపు వెంట్రుకలు, బట్టలు తెల్ల షర్టు, తెల్ల బనియను నీలము రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, మృతుని వద్ద ఎలాంటి ఆనవాళ్లు లభ్యం కాలేదన్నారు. ఎవరైనా ఈ మృతుని వివరాలు తెలిస్తే హిందూపురం రైల్వే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ సమాచారాన్ని వాట్సప్ గ్రూపులో కూడా ఫార్వర్డ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు వివరించారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్ వాయిదా

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించి నిమిత్తం ఈనెల 10వ తేదీన నిర్వహించాల్సిన జాతీయ మెగా లోక్ అదాలత్ వాయిదా పడినట్లు అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ తెలిపారు. ఉన్నత న్యాయస్థానాల ఆదేశాలతో మెగా లోక్ అదాలత్ వాయిదా పడింద దన్నారు. జులై 5వ తేదీన ఈ జాతీయ మెగా లోక్ అదాలత్ జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని న్యాయవాదులు, కక్షిదారులు గమనించాలని ఆమె సూచించారు.

# కార్మికులకు అన్ని సదుపాయాలు కల్పించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలని వక్తలు సూచించారు. మంగళవారం లోక్ అదాలత్ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా తెలుగు చేనేత పారిశ్రామిక శిక్షణా కేంద్రంలో టైలరింగ్ లో శిక్షణ పొందుతున్న మహిళలకు కార్మిక చట్టాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటీర్లు గోపాలకృష్ణ, శశి కుమార్, చంద్రకాంత్, మార్గదర్శి మాళప్ప మాట్లాడుతూ, గార్మెంట్ పరిశ్రమలో మహిళల హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఈ పరిశ్రమలో మహిళలు చాలా మంది పని చేస్తారు. వారికి అనేక హక్కులు ఉన్నాయని తెలిపారు.గార్మెంట్ పరిశ్రమలో పనిచేసే మహిళలు పురుషులతో సమానమైన పనికి సమానమైన వేతనం పొందాలన్నారు. పని ప్రదేశంలో వేధింపుల నుండి రక్షణ పొందేందుకు ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నట్టు తెలిపారు. అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలు చట్టాలపై అవగాహన లేకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సమాన వేతన చట్టం ప్రకారం సమానమైన జీత భత్యాలు వుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, సుప్రజ, బ్యూటీషియన్ శ్వేత, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలి- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్ద హెలిప్యాడ్, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను, గ్రామసభ వద్ద ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అనంతపురం ఆర్డీవో, ఆర్.అండ్.బి. ఎస్ఈలను ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ బ్రిడ్జి వద్ద అవసరమైన ఏర్పాట్లను చేపట్టాలని హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈకి సూచించారు. గ్రామసభ ఏర్పాటు కోసం తగిన చర్యలు తీసుకోవాలని గుంతకల్ ఆర్డీవోని ఆదేశించారు. డిపిఓ, మున్సిపల్ కమిషనర్ లు శానిటేషన్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. కార్యక్రమం సందర్భంగా తాగునీటి ఏర్పాట్లు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం ఆయా శాఖల అధికారులు అన్ని రకాల చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు కేశవ నాయుడు, శ్రీనివాస్, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, డిఎల్డివోలు లలితా బాయి, విజయలక్ష్మి, హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈ, తహసీల్దార్లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ డి టి నీ కాపాడుకుందాం

ప్రజా భూమి బ్యూరో, అనంతపురం



వెనుకబడిన అనంతపురం జిల్లాలో గత 60 సంవత్సరాల నుండి నిస్వార్థంగా సేవలందిస్తున్న రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్యా, వైద్య, వసతి సేవలే కాకుండా రైతులకు సంబంధించిన చెక్ డాములు క్రింద బోర్లు ఉచితంగా మంచి నీటి సరఫరా మొదలగు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వంతో పోటీపడి ఉచితంగా ప్రజలకు సేవలు చేస్తున్న విషయం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రజలకే కాకుండా యావత్ ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరికీ కూడా తెలుసు అటువంటి ఆర్డిటి సంస్థకు వస్తున్న నిధులను ఆపివేయడం దారుణమన్నారు. మంగళవారం నగరంలోని దీక్ష శిబిరం నందు ఆర్డిటికి నిధులు వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. అందుకు సంబంధించిన ( fcra) foreign contribution Regulation Act 2013 ద్వారా వచ్చే నిధులకు సంబంధించి రెన్యువల్ చేయాలని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు గత వారం రోజుల నుండి ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించాలని పోరాడుతున్నారు. కావున ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకొని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు న్యాయం చేయాలని సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేయుచున్నది. అఖిలపక్ష కమిటీ చేయుచున్న నిరాహార దీక్షలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ హొన్నురప్ప ప్రత్యక్షంగా పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో ఆశ్రయ నిర్వాహకులు కాట్నే కాలువ కృష్ణారెడ్డి, దేవి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల సృజనాత్మకతను వెలుగులోకి తీసుకురావడం అభినందనీయం

## -ప్రముఖ కవి, రచయిత సడ్డపల్లె చిదంబర రెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కళాశాలలో చదువుతున్న విద్యార్థినీలను ప్రోత్సహించి, వారిలో ఉన్న సృజనాత్మకతను వెలుగులోకి తీసుకు రావడానికి ప్రత్యేకించి కుముద్వతి పేరిట కళాశాల మ్యాగజైన్ తీసుకు రావడం అభినందనీయమని ప్రముఖ కవి, రచయిత సడ్డపల్లె చిదంబర రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు రూపొందించిన కుముద్వతి (స్థానికంగా కుందేరు) కళాశాల మ్యాగజైన్ విడుదల కార్యక్రమం మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్య క్రమానికి ప్రముఖ కవి, రచయిత సడ్డపల్లె చిదంబర రెడ్డి పాల్గొని విడుదల చేశారు. ఈ సందర్భంగా చిదంబర రెడ్డి మాట్లాడుతూ, కళాశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రగతి ప్రముఖ కథకులు, కవయిత్రి కావడంతో విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారిలో ఉన్న కళలను, సృజనను వెలికి తీయడానికి చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా ఈ సంచిక తేవడం మెచ్చుకోదగ్గ విషయమన్నారు. కేవలం తెలుగులోనే కాక ఆంగ్లము, హిందీ, ఉర్దూ భాషల్లో కూడా విద్యార్థులతో కథలు, కవితలు, అనుభవాలు, వ్యాసాలు రాయించి, అందంగా గీసిన రంగుల చిత్రాలను కూడా ముద్రించిన పుస్తకం ఎంతో ఆకర్షణీయంగా ఉందన్నారు. ఇదే విధంగానే ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులను ప్రోత్సహించి మ్యాగజైన్ లను తీసుకొచ్చి నూతన ఒరవడికి నాంది పలకాలని ఆశించారు. తాను పట్టణంలో ఇంటర్ చదివే సమయంలో రాసిన చిన్న కవిత ప్రచురించబడి, దానిని అధ్యాపకులు బాగా మెచ్చుకోవడంతో కవిగా, రచయితగా ఎదగడానికి మొదటి మెట్టు అయ్యిందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, అధ్యాపకులు శ్రీలక్ష్మి, శ్రీధర్, మశోద దేవి, ప్రకాష్ రావు, భోజప్ప, సూపరింటెండెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుకు ఆర్థిక సహాయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పట్టణంలోని ఓ టీవీ ఛానల్ లో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పాంచజన్య బ్రిలియంట్స్ పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు రూ. 10 ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ తరపున రూ.10 వేలు మొత్తం రూ. 20 వేలు చెక్కు రూపంలో జర్నలిస్టు గోపాల్ కు పాఠశాలలో అందించారు. ఈ సందర్భంగా పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ, జర్నలిస్టులు వారి ఆరోగ్యాన్ని సైతం పక్కనపెట్టి నిత్యం ప్రజా సమస్యల కోసం వార్తలను సేకరించి, వాటిని కథల రూపంలో సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి ప్రజా చైతన్యాన్ని తీసుకువస్తుంటారన్నారు. అలాంటి జర్నలిస్టు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తనను చాలా కలచి వేసిందన్నారు. వెంటనే పాంచజన్య భారతి శ్రీనివాస్ ట్రస్ట్ తరఫున, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ తరఫున తమవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పాత్రికేయ మిత్రునికి వెంటనే స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించిన శ్రీనివాసులకు హిందూపురం ప్రెస్ క్లబ్ తరపున అధ్యక్షులు రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ షబ్బీర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు రియాజ్, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మా భూమిని కబ్జా చేశారు... కాపాడండి-బాధితుల వేడుకోలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




తమ భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేసి వేధింపులకు గురి చేస్తున్నారని, తమ భూమి తమకు దక్కేల అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు వేడుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు రత్నమ్మ, ముత్యాలమ్మలు మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో తమ ఆవేదన వ్యక్తం చేశారు. లేపాక్షి మండలం కొండూరు గ్రామ రెవెన్యూ పొలంలో తమ తండ్రి పేరు పై సర్వ హక్కులు కలిగిన 4 ఎకరాల సాగు భూమిని ఓ భూస్వామి దౌర్జన్యంగా కబ్జా చేసి మోసం చేశారని వాపోయారు. ఆయన నుండి తమ కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించి భూమిని కాపాడాలని కోరారు. తమ తల్లిదండ్రులు జోగి అంజనప్ప,ముత్యాలక్క గా తెలిపారు. వీరికి తాము ఐదు మంది ఆడపిల్లలు సంతానమయ్యారని, తమ తల్లిదండ్రులు కష్టపడి తమను పెంచి పోషించిపెళ్లి చేశారన్నారు, కొన్ని సంవత్సరాల క్రితం తల్లి కొడుకు అయిన న్యాతమ్మ ,వెంకటరామిరెడ్డికు సంబంధించిన సర్వే నెంబర్ 165ు3లో 4 ఎకరాల సాగుభూమిని మా తండ్రి జోగి అంజనప్ప కొనుగోలు చేశారన్నారు. తమ తండ్రి పేరు పై పక్క రిజిస్ట్రేషన్ జరిగిందన్నారు. అప్పటి నుండి ఆ భూమిలో వర్షాధార పంటలసాగు చేసుకుంటూ కుటుంబజీవనం సాగిస్తుండేవారమని తెలిపారు. అయితే 2024లో తమ తండ్రి మృతి చెందడం జరిగిందన్నారు. తమ తండ్రి చనిపోయిన తర్వాత ఈ యొక్క భూమి మీ తండ్రి ద్వారా భూమి కొనుగోలు చేశానని నారాయణ రెడ్డి అనే వ్యక్తి తమ కుటుంబ సభ్యులపై దౌర్జన్యం చేసి భూమి కబ్జా చేశారని ఆరోపించారు. తమ కుటుంబ సభ్యులకు తెలియకుండా మా తండ్రి భూమి ఎలా అమ్ముతారని నారాయణ రెడ్డిని ప్రశ్నిస్తే తమపై దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన నుండి తమకు రక్షణ కల్పించి తమ భూమిని కాపాడాలని వేడుకున్నారు.

# మహిళల సమగ్ర వికాసం కోసమే ప్రత్యేక యాప్

## -ప్రతి మహిళ ఆర్థికాభివృద్ధి సాధించాలి

## -మహిళాకాశం యాప్ శిక్షణలో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




మహిళల సమగ్ర వికాసం కోసం ప్రభుత్వం మహిళాకాశం పేరిట ప్రత్యేక యాప్ రూపొందించి అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ యాప్ ను ఎలా వినియోగించుకోవాలి అన్న అంశాలను ప్రతి మహిళ అర్థం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విశ్వ జ్యోతి ఆధ్వర్యంలో మహిళాకాశం యాప్ పై మెప్మా రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక లావాదేవీల నిర్వహణతో పాటు కుటుంబాల వివరాలను ఈ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ యాప్ ద్వారా మహిళా సంఘాల కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న వ్యాపారం, పిల్లల చదువు, ఉద్యోగ అవకాశాలు వంటి పూర్తి వివరాలు నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వివరాలు యాప్ లో నమోదు చేయడం వల్ల బ్యాంకులలో రుణాల కోసం పడిగాపులు కాయాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ యాప్ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కు అనుసంధానం చేయడం వల్ల నేరుగా రుణాలను పొందే అవకాశం ఉందన్నారు. రూ. 5 లక్షల లోపు రుణం పొందాలంటే పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న మిషన్ కోఆర్డినేటర్ ద్వారా మంజూరు చేస్తారని, రూ.20 లక్షల వరకు మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ లాగిన్ లోనే రుణ అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకోసం ప్రతి మహిళా సంఘం పూర్తి వివరాలను నిక్షిప్తం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. మొత్తం వివరాలు యాప్ లో అందుబాటులో ఉంటే సభ్యుల హాజరు, పొదుపు ఎంట్రీ, అప్పుల వివరాలు, జీవనోపాదుల వివరాలు అప్లోడ్ చేయడం వల్ల సంఘ నిర్వాహణ సులభతరం అవుతుందన్నారు. శిక్షణ తీసుకున్న ఆర్ పీ లు అందరూ మహిళా సంఘాల వారికి సమగ్రంగా వివరించి, అన్ని వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా జీవనోపాదుల అధికారి వాసుదేవ రెడ్డి, జిల్లా ఐబి భవాని, డి ఎం సి గంగులయ్య, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, టీఎంసీ రమాదేవి, కోఆర్డినేటర్లు నాగేశ్వరి, నాగేంద్ర, తౌసిఫ్, పరంజ్యోతి, వరలక్ష్మి, గంగరత్నమ్మ, సాదిక తదితరులు పాల్గొన్నారు.

## మన కడప - స్వచ్ఛ కడప : కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి

ప్రజా భూమి, కడప సిటీ :




స్వచ్ఛ కడప నిర్మాణంలో భా గంగాసోమవారం మన కడప స్వచ్ఛ కడప ప్రోగ్రామును 38 వ డివిజన్ చిలకల బావి ఏరి యా నందు జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి రెడ్డి పా ల్గొని పరిసర ప్రాంతంలో ము న్సిపల్ అధికారులు, శానిటరీ సిబ్బంది తో కలిసి పర్యటిస్తూ, ప్రజలతో నేరుగా మాట్లాడిన అ మె కాలువల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాల ని, అంటురోగాలు వ్యాపించకుండా ఫాగింగ్ కార్యక్రమాలు స మర్థంగా నిర్వహించాలని ము న్సిపల్ అధికారులకు ఆదేశా లు జారీ చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమములో ప్రజలు కూడా కాలువల్లో,ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయకుండా,చెత్తను కేవలం చే త్త వాహనాలకు మాత్రమే ఇ వ్వాలని విజ్ఞప్తి చేశారు. మన కాలనీలు శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని ఆమె ఈ సందర్భంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బం ది, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అన్నారెడ్డి పేరమ్మ నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు

ప్రజాభూమి,వేముల




మండలంలోని చింతల జూటూరు గ్రామానికి చెందిన అన్నారెడ్డి పేరమ్మ (80 సంవత్సరాలు) మరణించడం తో ఆమె కుమారులు లక్ష్మీరెడ్డి, నిరంజన్ రెడ్డి, విశ్వేశ్వర రెడ్డి,కుమార్తె శివకుమారి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నిషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైద్రాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి కుటుంబం ముందుకు రావాలని , అంధుల కు చూపు ఇచ్చి అంధ రహిత సమాజ నిర్మాణం కొరకు కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానం చేసేందుకు 9966509364 లేదా 7093204537 లకు సంప్రదించి ఈ నేత్రదాన బృహత్కార్యం ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవా సమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## గుండెపోటుతో ఆర్టీసీ డ్రైవర్ మృతి

ప్రజా భూమి ఒంటిమిట్ట:



రాజంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి రామచంద్ర (43)మంగళవారం ఉదయం రాయచోటి ఆర్టీసీ బస్టాండ్ లో గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు ఆర్టిసి అధికారులు తెలిపారు ఉదయం రాజంపేట నుంచి రాయచోటికి చేరుకున్న ఆర్టీసీ బస్సు బస్టాండ్ లో పాయింట్ వద్ద నిలబెట్టి పక్కనే ఉన్న టిఫిన్ సెంటర్లో టిఫిన్ తినేందుకు నీటి కోసం వాటర్ బాటిల్ పట్టుకునేందుకు బస్టాండ్ లోని సెకండ్ ఫ్లోర్ లోకి వెళ్లారు అక్కడ డ్రైవర్ రామచంద్ర కు గుండెపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలి పోయి మృతి మృతి చెందారణి ప్రయాణికులు తెలిపారు మృతుడు రామచంద్ర స్వగ్రామం రాజపేట మండలం పోలి గ్రామానికి చెందిన వ్యక్తిగా ప్రతి ఒక్కరికి సుపరిచితుడు అతనికి భార్య, కుమారుడు, ఒక కూతురు ఉన్నట్లు సహచరులు తెలిపారు.

## ఎమ్ ఎల్ హెచ్ పి /సీ హెచ్ ఓ లు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన


ప్రజా భూమి తొండూరు :



మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు యందు వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయు చున్న ఎమ్ ఎల్ హెచ్ పి/ సీ హెచ్ ఓ లు వారి హక్కుల కోసం ప్రభుత్వం తో పోరాడటం హర్శించ దగ్గ విషయం . కానీ ఈ సందర్భంగా వారు వైద్యాధికారుల సేవలను మరియు ఏ ఎన్ ఎమ్ లను, సూపర్వైజర్ సిబ్బందికి చదువురాదని, చదువు రాని వారికి వేల రూపాయలు జీతాలుగా చెల్లిస్తుందని అంత జీతాలు వారికి అవసరం లేదని అవమాన పరచడం, డిపార్ట్మెంట్ లో పని అంత వారే చేస్తున్నట్లు ప్రచారము చేసుకోవడం విచారకరం ఈ సందర్భంగా సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి వారి నిరసన / వ్యతిరేకత తెలియ చేసారు. ఈ కార్య క్రమం నకు తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పెండ్లికట్ల మల్లయ్య పాల్గొని డిపార్ట్మెంట్ లో 30 సంవత్సరాల పైన అనుభవమున్న సూపర్ వైజర్లు. సీనియర్ ఏ ఎన్ ఎమ్ లను అవమాన కరంగా మాట్లాడటం క్షమించరాని నేరమని, ఆ విధంగా వేరే కేడర్ అందించే సేవలను కించపరచడం తగదని, గతంలో ఏమి సౌకర్యాలు లేని కాలం లో స్మాల్ పాక్స్ వ్యాధి ,పోలియో మహమ్మారిని దేశం నుండి తరిమి వేసి, వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం వంద శాతం అమలుకు కృషి చేసి, మలేరియా మహమ్మారి నీ అంత్య దశకి తీసుకువచ్చి , వంద శాతం ఆసుపత్రి ప్రసవాలు అమలుకు కృషి చేసి, నిత్యం ప్రజలతో ఉండి . కరోనా కబంధ హస్తాల నుండి ప్రజలని కాపాడి.ప్రాణ త్యాగాలు చేసి ,వ్యాధుల నిర్మూలన కొరకు,నిరంతరం ప్రజా ఆరోగ్యము అభివృద్ధి కొరకు నిరంతరం కృషి సల్పుతున్న సిబ్బందిని అవమాన పరచడం ఆక్షేపనీయం,క్షమించరాని విషయమని తెలియచేసారు. వీరి చర్యలు ఇదే విధంగా కొన సాగితే , మాటలు అదుపులో ఉంచుకొనపోతే భవిష్యత్ లో సరైన మూల్యం చెల్లించవలసి వస్తున్నదని తెలియచేసారు. తర్వాత సిబ్బంది అందరూ కలిసి వైద్యాధికారి డాక్టర్ ఆరీఫుల్లాకి వినతి పత్రం సమర్పించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి

ప్రజాభూమి పోరుమామిళ్ళ :



పోరుమామిళ్ల పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీకళాశాలసమీపం లో బైక్ ను టిప్పర్ ఢీ కొట్టడంతో తిమ్మారెడ్డిపల్లెకు చెందిన లక్షుమ్మ అనే (51) మహిళ అక్కడికక్కడే మృతిచెందారు.ఒక కేసు నిమిత్తం లక్షుమ్మ, ఆమె కుమారుడు దుగ్గిరెడ్డి, కోడలు తన మోటారు బైక్ పై బద్వేలు కోర్టుకువెళ్లి అక్కడ పనిముగించు కొని ఇంటివస్తుండగా పోరుమామిళ్ళ పట్టణములోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో కిరాగా తిమ్మారెడ్డిపల్లి రోడ్డుకు మరలుతుండగా వెనుకాల వచ్చిన మేఘన కంపెనీ కి చెందిన ట్రిప్పర్ కంకర లోడుతో వస్తూ ఢీకొట్టింది. దీంతో లక్షుమ్మ టిప్పర్ టైర్ క్రిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. ఆమెకుమారుడు దుగ్గిరెడ్డి, కోడలు ఎగిరి పక్కన బడి తృటిలో తప్పించుకున్నారు. ఈమెరకు పోరుమామిళ్ళ ఎస్సై కొండారెడ్డి ఘటన స్థలానికి చేరుకుని విచారించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం పోరుమామిళ్ళ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రిప్పర్ ను స్టేషన్ కు తరలించారు.ఈఘటన ఆగ్రామం లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కేపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల



కె.పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థుల కు డీఎస్సీ పుస్తకాలను ప్రముఖ పారిశ్రామికవేత్త కోలా ప్రసాద్ ఆధ్వర్యంలో సి ఎస్ ఐ చర్చి కాంపౌండ్ సమీపంలో ఉన్న ఆయన కార్యాలయం లో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకు నేందుకే కెపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 80 వేల రూపాయలు వెచ్చించి ఈ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఏపీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సేవా కార్యక్రమాలు చేసేందుకు కేపీ ఫౌండేషన్ ఎప్పటికీ ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, కోలా ప్రసాద్ యువసేన సభ్యులు, అంబేద్కర్ కమిటీ సభ్యులు అశోక్ , గంగయ్య, మనోహర్, మాణిక్యరావు, మణి, తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ పై భారత్ యుద్ధానికి సిద్ధంగా ఉంది మాజీ ప్రభుత్వ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పాకిస్తాన్ పై భారత్ యుద్ధానికి సిద్ధంగా ఉన్నదని. పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిఫ్ మునీర్ యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడం. ఆయన షియా వర్గానికి చెందినవారు .పాకిస్తాన్ లో సునీలు 80 శాతం మంది ఉన్నారు అందువల్ల ఆయనను ఆర్మీ చీఫుగా తొలగించాలని అక్కడ ఆర్మీ లో ఉన్నవారు ప్రయత్నిస్తున్నారు .అందువల్ల ఆయన ఖచ్చితంగా యుద్ధమే చేయాలని తన పదవి గండం తప్పుతుందని ఆయన భావిస్తున్నారు. భారత్ ఇప్పుడు అరేబియా సముద్రంలో యుద్ధనౌకలు వైమానిక దళం బార్డర్లో మన త్రివిధ దళాల సైనికులు సిద్ధంగా ఉన్నారు. పాకిస్తాన్ విడిపోయినప్పుడు పాకిస్తాన్ లో హిందువులు ఎంతమంది ఉండేవారు. ఇప్పుడు ఎంతమంది ఉండేది అందరికీ తెలుసు. అలాగే బంగ్లాదేశ్లో హిందువులు అప్పుడు ఎంతమంది ఉండేవారు ఇప్పుడు ఎంతమంది ఉండేవారు. భారత్లో ముస్లింలు అప్పుడు ఎంతమంది ఉండేవారు ఇప్పుడు ఎంతమంది ఉండేవారు. పాకిస్తాన్ కంటే భారత్ లోనే ముస్లింలు ఎక్కువగా ఉన్నారు దీన్నిబట్టి భారత దేశంలో నివసించు వారికి. అందరికీ ఓకే చట్టం ఒకే న్యాయం ఉన్నది. పాకిస్తాన్ బంగ్లాదేశ్ నుండి వచ్చిన ముస్లింలు అక్రమంగా వచ్చి ఇక్కడ ఆధార్ కార్డులు రేషన్ కార్డులు ఓటర్ కార్డు. సంపాదించుకొని మన ప్రభుత్వాలు ఇస్తున్న పథకాలను అనుభవిస్తున్నారు. ఇప్పుడు పశ్చిమ బెంగాల్ లో ముషీరాబాద్ లో హిందువులపై దాడులు హింసకాండ చేసి వారి ఇండ్లను దగ్ధం చేసి వారు ఇంటి నుంచి కట్టుబట్టలతో వలస పోవడం జరిగింది ఇదంతా ఇతర దేశాల నుంచి వచ్చిన వారి పని కానీ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఓట్ల రాజకీయం కోసం దాడి చేసిన వారిపై.ఎటువంటి చర్య లు తీసుకోలేదు. ఇప్పుడు భారత ప్రభుత్వానికి రష్యా అమెరికా ఇజ్రాయిల్ ఇంకా ప్రపంచ దేశాలు టెర్రరిజం పై మద్దతు తెలపడం జరిగింది. పాకిస్తాన్ కు చైనా. ఇరాన్. తురికిస్తాను మద్దతు ఇవ్వడం జరుగుతున్నది. యు.ఎన్.ఓ. లో భారత్ మద్దతు తెలపడం జరిగింది. భారత్ లోని 140 కోట్ల ప్రజలు అందరూ కూడా పాకిస్తాన్ కు గట్టి బుద్ధి చెప్పాలని మరొకసారి భారత్. అంటేనే భయపడే విధంగా ప్రజలందరూ కోరుతున్నారని ఆయన అన్నారు.

## ఇంటి ఇంటికి రేషన్ పంపిణీ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

**అనధికారికంగా రేషన్ డీలర్ల వద్ద పంపిణీ చేస్తున్న విషయం ఉన్నతాధికారులకు తెలియచేసిన స్పందించక పోవడం దారుణం**

**ప్రజల పక్షాన వైఎస్సార్సీపీ పోరాటం చేస్తుంది: వైఎస్సార్సీపీ నాయకులు**

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల వైఎస్సార్సీపీ నాయకులు పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, ఆర్టీఐ వింగ్ అధ్యక్షులు మారుతి రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు కార్తీక్ , విద్యార్థి విభాగం అధ్యక్షులు పోరెడ్డి జశ్వంత్ రెడ్డి లు మాట్లాడుతూ పులివెందుల లో ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం పొందాలంటే కూలీ పనులు చేసుకొనే జీవులకు ఒక్క రోజు కూలీ పోవాల్సిందే అనే చందంగా అధికారులు కార్డు దారులకు బియ్యం పంపిణీ చేయడం జరుగుతోంది అని, గతం లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి తమ ఇంటి వద్దకే వెళ్లి ఎండియూ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేసేవారని, కానీ ప్రస్తుతం పులివెందులలో పరిస్థితి దారుణంగా తయారయ్యిందని, రేషన్ డీలర్ లు తమకు వచ్చిన స్టాక్ ను ఎండీయూ వాహనదారు లకు ఇవ్వకుండా అరకొరగా, సమయ పాలన లేకుండా తూతూ మంత్రంగా తమ అనధికార స్టాక్ పాయింట్ లను రేషన్ షాప్ లగా మార్చుకుని బియ్యం పంపిణీ చేస్తున్నారనీ, కూలీ పనులు చేసుకునే వారు రేషన్ పొందాలంటే కచ్చితంగా ఒక్కరోజు సెలవు తీసుకుని రేషన్ షాప్ ల దగ్గర నిరీక్షించాల్సిందే అని, అసలు రేషన్ షాప్ డీలర్ లకు రేషన్ పంపిణీ చేయడానికి ప్రభుత్వం అధికారికంగా ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదని కానీ ఎండీయూ ఆపరేటర్ లను జీతం రాకుండా చేస్తాం అంటూ బెదిరించి ఎండీయూ ఆపరేటర్ లు తమ బయోమెట్రిక్ ద్వారా రేషన్ డీలర్ వద్దే ప్రజల వేలిముద్రలు తీసుకొని రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారని, రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా ఇక్కడ ఇంత తతంగం జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తు న్నారని కనీసం ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రేషన్ బియ్యం ఇంటి ఇంటికి పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టాలని వైఎస్సార్సీపి తరుపున డిమాండ్ చేశారు.

## బ్రహ్మంగారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధికార ప్రతినిధి నర్రెడ్డి తులసి రెడ్డి



ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని ఆరాధన మహోత్సవాల సందర్భంగా పిసిసి అధికార ప్రతినిధి నర్రెడ్డి తులసిరెడ్డి మంగళవారం బ్రహ్మంగారిని దర్శించుకున్నారు. మఠం పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందిచారు.దత్తత్రేయ స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అమర్నాద్ రెడ్డి మరియు కార్యకర్తలు దర్శన అనంతరం మర్యాద పూర్వకంగా కలిశారు.

### అమర్నాథ్ రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నర్రెడ్డి తులసిరెడ్డి



అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా సోమ అమర్నాథ్ రెడ్డి ఎన్నిక అయిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ రాజ్యసభ సభ్యులు మాజీ జడ్పీ చైర్మన్ ప్రస్తుత ఏఐసిసి కమిటీ సభ్యులు నర్రెడ్డి తులసి రెడ్డి మంగళవారము జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ సోమ అమర్నాథ్ రెడ్డి ఇంటికి వచ్చి అమర్నాథ్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తులసి రెడ్డిని అమర్నాథరెడ్డి కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సోమ అమర్నాథరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి - ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



రాయలసీమ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన పవిత్ర పుణ్య క్షేత్రం గండి ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించాలని ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గండి దేవస్థానాన్ని మంగళవారం నాడు స్థానిక బీజేపీ నాయకులతో కలసి పరిశీలించారు. గండి దేవస్థానం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ జె. వెంకట సుబ్బయ్య కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లోనే ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ గండి వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం అని అన్నారు. గత ప్రభుత్వం రూ. 26 కోట్ల రూపాయలతో ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టి నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు పూర్తి కాలేదని అన్నారు. గత ప్రభుత్వం ఆలయాల పట్ల వాటి ఆస్తుల పట్ల ఉన్న చిన్నచూపే ఇందుకు ఉదాహరణ అని ఆయన అన్నారు. కాణిపాకం, యాదగిరిగుట్ట వంటి ఆలయాలు త్వరగా పూర్తిచేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారని అలాంటిది ఈ ప్రాంత వాసి ముఖ్యమంత్రిగా ఉండి కూడా ఆలయం ప్రారంభానికి నోచుకోకపోవడం దారుణమని అన్నారు. సాక్షాత్తు శ్రీరామచంద్రుల వారి బాణం ముల్కితో రూపుదిద్దుకున్న ఆంజనేయ స్వామి మూలవర్లను దర్శించుకోవడానికి ఇంకా ఎన్ని ఏళ్ళు పడుతుందో దేవస్థాన అధికారులు చెప్పాలని అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి స్వామివారిని బాలాలయంలో దర్శించుకొని భక్తులు వెను తిరుగుతున్నారని అన్నారు. ఏటా 5 కోట్ల ఆదాయం ఉన్న అతిపెద్ద దేవాలయం గండి క్షేత్రమని ఇంత ఆదాయం ఉన్న ఇంత వరకు ఎందుకు పూర్తి చేయలేదని ఆయన అధికారులను ప్రశ్నించారు. శ్రావణమాసం లోపు ఆలయ నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం, దేవస్థాన అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఆలయ నిర్మాణం పూర్తి కాలేదని అన్నారు. కనీసం ఇప్పటికైనా దేవస్థాన అధికారులు గండి ఆలయ పునర్నిర్మాణం పనులపై శ్రద్ధ పెట్టి భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రారెడ్డి లక్ష్మీరెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, నవీన్, శివ కుమార్, తిరుపాల్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, దశరథ, రాజా రెడ్డి, గంగిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, చరణ్, ప్రసాద్ రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రసాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ, మలేరియాపై అవగాహన కల్పించాలి

**- తాళ్లపల్లి పిహెచ్సి వైద్యుడు డా.పృథ్వీకుమార్**

**- జ్వరం సోకిన ప్రతి ఒక్కరికీ రక్త పరీక్షలు**

ప్రజాభూమి, వేంపల్లె



తమ ఇళ్ల ప్రాంతాల్లో శుభ్రతతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డా.పృథ్వీకుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆ పిహెచ్సి కేంద్రంలో ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.పృథ్వీకుమార్ రెడ్డి మాట్లాడుతూ మలేరియా రక్తపూతల టార్గెట్ ని ప్రతి ఆరోగ్య కార్యకర్త పూర్తి చేయాలన్నారు. ప్రతి, బుధ, శని వారాల్లో రక్త పూతలు ల్యాబ్ కి అందజేయాలని ఆదేశించారు. అలాగే గ్రామాల్లో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఆయా స చి వా ల య ం పరిధిలోని ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది ఫీవర్, లార్వా సర్వేలు చేపట్టాలని కోరారు. దోమల పెరుగుదలకు కారణమైన నీటి నిల్వలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ షఫిఉన్నిషా, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు ఫకృద్దీన్, వెంకటలక్ష్మి, అరుణాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాలలో భాగంగా కానాల మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో మూడోవ రోజు మజ్జిగ పంపిణీ

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మం గారి ఆరాధన గురుపూజ మహోత్సవాలలో భాగంగా తెలుగు దేశం పార్టీ యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో మూడోవ రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరాధన మహోత్సవాలకు వేలాది మంది భక్తులు దాహం తీర్చుట కొరకు తమ వంతు సహాయంగా మజ్జిగ పాకెట్స్ మరియు వాటర్ పాకెట్స్ వారం రోజుల పాటు పంపిని చేయటం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, యల్లటూరు సాంబశివ రెడ్డి యత్తపు ఈశ్వర్ రెడ్డి, పూజ శివయ్య,పూటలా శివ, రామాంజనేయులు నాయుడు, తేదేపా మండల ఉపాధ్యక్షుడు శీలం నరసింహా గౌడ్, హౌసింగ్ ఏ ఈ నాగ జ్యోతి,పీఓ ఆర్ డి సురేష్ బాబు,తేదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## బొప్పాయి పంట నష్టాన్ని పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మార్కాపురం మండలం గజ్జలకొండ గ్రామాల్లో నిన్న సాయంత్రం 5 గంటలకు 6 గంటలకు వీచిన బలమైన ఈదురు గాలులకు బొప్పాయి తోటలు 15 మంది రైతులు లకు సంబంధించిన 38 ఎకరాలు వరకు పూర్తిగా నష్టం వాటిలినట్లుగా పరిశీలించడం జరిగినది, వీటి ప్రాథమిక అంచనా ఇప్పటికే పై అధికారులకు పంపించడం జరిగినది, తుది జాబితాను ఈ రెండు రోజుల్లో పై అధికారులకు చేరవేసి రైతులకు మేలు జరిగే విధంగా చేయడం జరుగుతుందిఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి వాసు రమేష్వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ సహాయకులు, నవీన్ రెవెన్యూ అధికారి, సౌజన్య మరియు రైతులు పాల్గొన్నారు.

## భగవాన్ బాబా వారి మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని ఎన్ఎస్ నగర్ లో వెలసిన భగవాన్ సత్య సాయి బాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని సత్య సాయి బాబా సేవ సమితి వారు జిల్లా హాస్పిటల్ నందుఇన్ పేషెంట్స్ అవుట్ పేషెంట్స్‌ల కు పులిహార ప్యాకెట్ల లు బిస్కెట్లు బ్రెడ్ పండ్లు ఫల హారము పంపిణీ చేశారు అనంతరం. దేవస్థాన కన్వీనర్ గంట రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈరోజుసాయం త్రం.నారాయణ సేవ జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు పాల్గొని భగవాన్ బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులుపొందవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ సిహెచ్ సుబ్బారావు డాక్టర్ విజయ బాబు. గోనుగుంట్ల శ్రీధర్ బాల చెన్నయ్య మునిస్వామి రూపేష్ కన్వీనర్ ఘంటా రామకృష్ణారెడ్డి పలువురు సాయి భక్తులు పాల్గొన్నారు

## మార్కాపురం ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ రాక

### ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల రజక సేవా సంఘం అధ్యక్షులు దేవలూడి శంకర్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం 7 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక కార్పొరేషన్ ఛైర్ పర్సన్ శ్రీమతి సావిత్రి ఒంగోలు పర్యటన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి సావిత్రి ఈ నెల 7 వ తేదీన ఒంగోలు లో ప్రభుత్వ ఆర్&బి గెస్ట్ హౌస్ నందు అందుబాటులో ఉంటారు. .ప్రకాశం జిల్లా పర్యటన లో బాగంగా ఆమె జిల్లా కు రానున్నారని మంగళవారం రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ ఒక ప్రకటన లో తెలిపారు. అలాగే మార్కాపురం పట్టణం లో కూడా 8 వ తేదీన గురువారం పట్టణం లో ఉన్న బాయ్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ పక్కన ఉన్న పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లో అందుబాటులో ఉంటారు. మార్కాపురం పట్టణం లోని రజక నాయకులు, చుట్టూ పక్కల ఉండే గ్రామాలలోని రజకులు, కార్యకర్తలు, ప్రకాశం జిల్లా లోని రజక సోదరి రజక సోదరులు వారికీ ఏమైన సమస్యలు ఉంటే సావిత్రి దృష్టి కితీసుకోనివేళ్ళవచ్చు, వినతి పత్రం ఇవ్వవచ్చు అని తెలిపారు. సావిత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టి కి తీసుకొని వెళ్లి సమస్యలు పరిస్కారం అయ్యేలా కృషి చేస్తారు అని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం రజకుల కోసం చేస్తున్న కార్యక్రమా ల గురించి కూడా సావిత్రి ఈ సమావేశం లో రజకులకు వివరిస్తారు

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సీతా నవమి(పుట్టినరోజు) వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని పాండురంగ స్వామి దేవస్థానం నందు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సీతమ్మ వారి పుట్టినరోజు వేడుకలు. ఎంతో భక్తి శ్రద్ధలతో. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా దుర్గా వాహిని సంయోజన అధ్యక్షురాలు గొల్ల అపర్ణ మాట్లాడుతూ సీతమ్మను వారినిఆదర్శంగా తీసుకొని ఎలా నడుచుకోవాలి కుటుంబ విలువలను పిల్లలకు మనము తెలియజేయాలని అన్నారు. సమాజంలో. మహిళలపై జరుగుతున్న దాడుల ఆకృత్యాలుగురించి సమాజ శ్రేయస్సు కోసం మహిళలు ముందుగా తెలుసుకోవాలని అన్నారు ప్రతి మహిళ సమాజం కోసం కొంత సమయాన్ని కేటాయించాలని. ఆమె కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మానవతా సేవా సంస్థ జిల్లా కన్వీనర్ గుంటకవనజాక్షి . గొల్ల వరలక్ష్మి పెసల ప్రసన్న వాసవి. విద్యా నికేతన్ వైస్ ప్రిన్సిపాల్ నారాయణం లావణ్య తడిక మల్ల జయశ్రీ భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని తదితర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాగుల పుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నందు అన్నదానం


ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణం కంబం రోడ్ నాగుల పుట్ట శ్రీ.వీరాంజనేయస్వా మి వారి దేవస్థానం నందు మార్కాపురం జనసేన న్యాయ సలహాదారులు రవీంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను ప్రారంభించిన జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ప్రెసిడెంట్ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్ దేవస్థాన కమిటీ వైస్ ప్రెసిడెంట్ జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు జనసేన నాయకులు విజయరావు నరసింహారావు పిన్నెబోయిన శ్రీనివాసులు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

## రైతు కుటుంబానికి అండగా... ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి, చంద్రగిరి



ఈ నెల రెండవ తారీఖున యర్రావారిపాళ్యం మండలం బోడేవాండ్ల పల్లి పంచాయతీ పి.వడ్డిపల్లి గ్రామానికి చెందిన కె.రమణ పొలం పనుల నిమిత్తం వెళ్లి పిడుగు పాటుకు గురై మృతి చెందారు. స్థానిక నాయకులద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుడి భార్య కె.భారతి కి ప్రభుత్వం నుండి 4 లక్షల రూపాయలు ఆర్థిక సాయం చెక్కు రూపంలో అందించి... వారి కుటుంబానికి స్థానిక పార్టీ నాయకులు అండగా ఉండాలని కోరారు. త్వరితగతిన ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం వచ్చే విధంగా చేసిన ఎమ్మెల్యే పులివర్తి నానికి మృతుడి భార్య కె. భారతి , స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్యాన్సర్ నివారణ దిశగా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు**

**జిల్లాలో క్యాన్సర్ నివారణ దిశగా కార్యక్రమాలు చేపడుతున్నాము :**

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

ప్రజా భూమి,తిరుపతి



క్యాన్సర్ నివారణ దిశగా ప్రతి ఒక్కరికి అవగాహన, ఎన్ సి డి సర్వే ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి అని రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇన్చార్జ్ అధికారి ఎం టి కృష్ణబాబు తెలిపారు.

మంగళవారం తనపల్లెలోని స్వయం సహాయక సంఘాల భవనాన్ని, సచివాలయం ను రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ ఆఫీసర్ మరియు జోనల్ ఇన్చార్జి అధికారి ఎం. టి కృష్ణబాబు, కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇన్చార్జి అధికారి మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాలు రుణాలను సంబంధించిన అంశాలు కాకుండా ఆరోగ్యపరమైన అంశాలపై కూడా సమావేశంలో చర్చించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులే కాకుండా వైద్య సిబ్బంది కూడా హాజరై ఆరోగ్యపర అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. సీజన్ వ్యాధులు, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ వారు అందజేస్తున్న కిట్స్ ను సద్వినియోగం చేసుకునేలా ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అవగాహన కల్పించాలన్నారు. ఏఎన్ఎం లు, ఎన్ సి డి లు సర్వే ప్రక్రియలో చేస్తున్నటువంటి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి వ్యాధులకు సంబంధించి సరైన డేటా తీసుకుంటున్నారో లేదో అని వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఎన్ సి డి సర్వే ప్రతి మనిషి యొక్క బేసిక్ ఆరోగ్య సమాచారాన్ని తెలుసు కోవడం కోసమేనని, కావున వైద్య సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రారంభ దశలోని క్యాన్సర్ ను గుర్తించి నివారణ దిశగా ..జిల్లాలో మరెన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలనీ అన్నారు. అనంతరం స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇన్చార్జి తనపల్లి సచివాలయం తనిఖీ చేసి సచివాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామ సచివాలయం సిబ్బంది అందిస్తున్నటువంటి సేవలను ఆరా తీశారు. పెన్షన్ పంపిణీ, హౌసింగ్, రీసర్వే, తదితరు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గత రిసర్వే లో ఉన్న దొర్లిన తప్పులను సరిదిద్దేలా పక్కా గా మళ్ళీ రిసర్వే చేపడుతున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ ఆఫీసర్ మరియు జోనల్ ఇన్చార్జి అధికారి కి తెలిపారు. జిల్లాలో క్యాన్సర్ నివారణ దిశగా అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. అందులో భాగంగా ఎన్ సి డి సర్వే ద్వారా కూడా ప్రజలకు క్యాన్సర్ పట్ల అవగాహన తో పాటు నివారణ మార్గాలను వైద్య సిబ్బంది తెలియ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, మహిళా సంఘాల సభ్యులు, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, సచివాల సిబ్బందిపాల్గొన్నారు

## శ్రీవారి మెట్టుమార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

### - టిటిడి ఈవో జె. శ్యామలరావు

ప్రజాభూమి, చంద్రగిరి



తిరుమల శ్రీవారి దర్శనార్ధం కాలినడకన వచ్చే భక్తులకు శ్రీనివాస మంగాపురం సమీపంలోని శ్రీవారిమెట్టుమార్గంలో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామనిటిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు తెలిపారు. కాలినడకన వెళ్లే మార్గంలో టోకెన్లు పొందేందుకు భక్తులు అసౌకర్యానికి గురౌతున్నట్లు తెలియడంతో టిటిడి అదనపు శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మంలతో కలిసి ఆయన మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగాఈవో మాట్లాడుతూ శ్రీవారి మెట్టు మార్గంలో టోకెన్లు పొందడానికి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఆటోవాలాల నుండి సరైన సహకారం లేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను ఆటోవాలాలు స్వప్రయోజనాలకు వాడుకుంటున్నట్లు, భక్తుల నుండి విచ్చలవిడిగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు శాశ్వత పరిష్కార మార్గం దిశగా చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు. భక్తులకు టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించుకుని, మరింత మెరుగైన పటిష్టమైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తిరుపతి నుండి శ్రీవారి మెట్టు మార్గం వరకు బస్సుల సంఖ్య పెంచడాన్ని మరియు టోకన్ల జారీ కౌంటర్లను పెంచే అంశాలను పరిశీలిస్తామన్నారు. భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి పటిష్ట సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి సీఈ సత్యనారాయణ, ఎస్ ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, టిటిడి డిప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఒంటిమిట్టలో సీతాదేవి జయంతి ఉత్సవాలు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



భారతీయ సంస్కృతి, పురాణాలు, ధర్మ సంబంధిత సంప్రదాయాల్లో సీతాదేవికి ఉన్న స్థానం విశిష్టమైనది. శ్రీరాముడి ధర్మపత్ని అయిన సీతా మాత జన్మదినమైన సీతా జయంతి రోజున రెండవ అయోధ్యగా పేరుగాంచిన శ్రీ ఒంటిమిట్ట కోదండ రామాలయంలో సీతాదేవి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు టిటిడి అధికారులు ఆలయ అర్చకులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ సందర్భంగా సీతాజయంతిని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముఖ్యంగా ఒంటిమిట్ట పవిత్ర క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహించబడ్డాయి. రామాలయం వద్ద ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాల పఠనం, పురాణ ప్రవచనాలు జరిగాయి. మహిళలు మంగళహారతులు ఇచ్చి సీతామాతను అర్చించగా, ఉత్సవాల్లో భాగంగా సీతామాత మహాత్మ్యం, ఆమె సత్యనిష్ఠ, పతివ్రతా ధర్మం గురించి పండితులు ఉపన్యాసాలు ఇచ్చారు. సామూహిక భజనలు చేశారు, అన్నదాన కార్యక్రమాలు, వచ్చిన భక్తులకు పసుపు కుంకుమ జాకెట్టు, ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు,సీతమ్మ జయంతి విశిష్టతను ప్రధాన అర్చకులు వివరించారుసీతాదేవి జయంతి భారతీయ సంస్కృతిలో స్త్రీధర్మం, సత్యనిష్ఠకు ప్రాతినిధ్యంగా నిలిచే పవిత్ర ఉత్సవం. ఈ ఉత్సవం సందర్భంగా ఆమె జీవితం మనకు ఆదర్శంగా నిలుస్తుంది. సమాజంలో సద్గుణాల ప్రతిష్ఠను గుర్తుచేస్తూ, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేలా ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు, డిప్యూటీ ఈవో నగేష్ బాబు, మరియు,ప్రధాన అర్చకులు వీణ రాఘవ ఆచార్యులు, మనోజ్ కుమార్, శ్రావణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ప్రతాప్ స్వామీజీ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి,తిరుపతి రూరల్



ఏకవీర సేవా ఫౌండేషన్ ను స్థాపించి జిల్లాలో హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తూ మరోపక్క పేదలకు ఆపన్న హస్తం అందిస్తూ అనునిత్యం సేవా కార్యక్రమాలు చేస్తున్న పూజ్య శ్రీ ప్రతాప్ స్వామిజీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరుపతి రూరల్ మండలం ముల్లపూడి గ్రామంలో వెలిసిన పురాతనమైన శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని శోభాయమానంగా అలంకరించారు. అక్కడికి విచ్చేసిన భక్తులు, గ్రామస్తులు మొక్కులు చెల్లించుకొన్నారు. అనంతరం ప్రతాప్ స్వామీని ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విచ్చేన భక్తులకు అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు గుండాలు గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఓ పక్క ప్రజల్లో ఆధ్యాత్మిక జ్యోతులు వెలిగిస్తూ మరో పక్క సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్న ప్రతాప్ స్వామికి ముక్కోటి దేవతలు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి గ్రామ సర్పంచ్ సురేష్ రెడ్డి తిరుచానూరు గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఏకవీర సేవ ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, కుప్పిరెడ్డి గంగుల రెడ్డి, వినోద్ రెడ్డి, దేవరాజులు, శివ, కే ఎన్ రాజా, పొన్నాల జేజిరెడ్డి, రాజశేఖర్, సుబ్రహ్మణ్యం రెడ్డి, నాగేశ్వరరావు, మల్లారపు రవి తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోండి

### మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్

ప్రజాభూమి, పులివెందుల



2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా జిల్లాలోని మైనారిటీస్ లబ్ధిదారులకు (ముస్లింలు, భౌద్ధులు, జైనులు, సిక్కులు , పార్శికులు) ఎకనామిక్ సపోర్ట్ స్కీం (బ్యాంకబుల్ సబ్సిడీ పథకము) నాలుగు స్లాబ్ లో సబ్సిడీ రుణాలు ను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మొదటి స్లాబ్ క్రింద కిరాణా షాప్, పాన్ షాప్, చికెన్, మటన్ షాప్, ఫ్రూట్స్ స్టాల్స్, కూరగాయలు అమ్మకం, ఎలక్ట్రికల్ రిపైర్స్, సైకిల్ షాప్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ లక్ష వరకు, రుణాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. రెండవ స్లాబ్ క్రింద ఎ.సి, ఫ్రిడ్జ్ రిపైర్స్ వర్క్స్, ఆటోమొబైల్ స్పేర్స్ యూనిట్స్, బాటరీ సర్వీసింగ్, సేల్స్, సెల్ ఫోన్ రిపైర్స్, సేల్స్, ఫుట్ వేర్ షాప్స్ అవసరమైన మౌలిక సదుపాయాలు, వర్కింగ్ కాపిటల్, ఫాషన్ డిజైన్, బ్యూటీ పార్లర్ మొదలగు పథకాలు ఏర్పాటు చేనుకొనుటకు రూ. 3 లక్షలు వరకు నువ్వ నిన్నట్లు ఆయన తెలిపారు. మూడవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, రవాణ రంగం ఫాబ్రికేషన్ తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకొనుటకు రూ. 5లక్షల వరకు రుణం ఇవ్వనున్నట్లు తెలిపారు. నాలుగవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, జనరిక్ మెడికల్ దుకాణాలు, ఫిట్ నెస్ సెంటర్లు ఏర్పాటు రూ. 8 లక్షల వరకు ఋణసదుపాయం కల్పించుట కై బ్యాంకుల ద్వారా సబ్సిడీ ఋణముల కొరకు ఆన్ లైన్ ద్వారా అర్హులైన మైనారిటి అభ్యర్థు లు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మైనారిటీస్ వర్గాలకు (ముస్లింలు, భౌద్ధులు, జైనులు, సిక్కులు పార్శికులు) చెందిన వారై ఉండాలన్నారు.

అభ్యర్థి వయస్సు 21 -55 సంవత్సరముల లోపు ఉండీ, వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలకు రూ 1, 50 వేలు, పట్టణ ప్రాంతాలకు రూ. 2లక్షల లోపు ఉండాలన్నారు. తెల్ల రేషన్ కార్డు , ఆధార్ కార్డు తప్పనిసరి అని ఆయన తెలిపారు. మొత్తం లక్ష్యంలో 33.3 శాతం మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు. అభ్యర్థి పాస్ పోర్ట్ సైజు ఫోటో, రవాణ పథకము క్రింద దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా జతపరచవలెన్నారు. కడప జిల్లా లో అర్హత, ఆసక్తి గల మైనారిటీస్ అభ్యర్థులు తమ దరఖాస్తులను 25-05-2025 లోపు ఆన్ లైన్ నమోదు చేసికొని సంబంధిత సర్టిఫికేట్లు జతపరచి సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మునిసిపల్ కమీషనర్ కు సమర్పించవలెనని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు ఆఫీస్ పనివేళల లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరే షన్, కడప వారిని 9290448452, 08562-241 137 సంప్రదించాలని ఆయన కోరారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677